TGTEL/25/A0784

నేటి ప్రభాత

# సూర్య

www.prabhatasurya.com

జాతీయ తెలుగు దిన పత్రిక

సోమవారం 12 అక్టోబర్-2026

ప్రచురణ: రంగారెడ్డి | ఎడిటర్ : పాలగోని రాజేష్ | సంపుటి: 02 | సంచిక: 133 | పేజీలు: 8 | వెల: 2రూ.



## సరికొత్త ఆలోచనలు కావాలి

చెన్నై: యువత, విద్యార్థుల కోసం దేశంలో విస్తృత అవకాశాలు వేచి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆదివారం తమిళనాడు వచ్చిన ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చెన్నైలోని జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ పాఠశాల స్వర్ణోత్సవాల్లో పాల్గొని కీలకోపన్యాసం చేశారు.

3లో

## ఎమ్మార్వో గారూ.. ఇదెక్కడి న్యాయం?

నిబంధనలు పేదలకేనా.. స్థిరాస్తి వ్యాపారులకు వర్తించవా?

- పేదల ఇళ్ల పట్టాలు రద్దు.. రియల్ లేఅవుట్‌కు రాచబాటా?"
- కేజీబీవీ పేరుతో నిర్మించిన రోడ్డు ఎవరికి ప్రయోజనం?
- ఎమ్మార్వో గారు ఇదెక్కడి విడ్డూరం...!
- స్థిరాస్తి వ్యాపారులపై సానుకూల వైఖరి ఎందుకు?
- నిబంధనలకు వారేమైనా అతీతులా?

2లో



## సీఈసీని కాపాడేందుకు ప్రజలతోనే యుద్ధమా?: సీజేపీ

**నేటి ప్రభాత సూర్య:** దిల్లీ పోలీసులు బలవంతంగా విమానంలోకి ప్రవేశించి తమను కిడ్నాప్ చేశారని కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధి సౌరవ్ దాస్ ఆరోపించారు. ఆ సమయంలో తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, తమ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారని, న్యాయవాదిని సంప్రదించేందుకు కూడా అనుమతించలేదని తెలిపారు. ఆదివారం విడుదలైన అనంతరం దిల్లీలో సీజేపీప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించారు. సౌరవ్ దాస్ మాట్లాడుతూ.. దేశంలో భయానక వాతావరణం సృష్టించారని, ఇదంతా కేవలం ఒక

మిగతా 2లో





# నల్గొండలో నకిలీ వైద్యుల దందా!

## ప్రజల ప్రాణాలతో చెలగాటం.. అధికారుల పర్యవేక్షణ ఏదీ?

### ప్రైవేట్ ఆసుపత్రుల్లో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం అమలవుతోందా?

**నల్గొండ / మర్రిగూడ, నేటి ప్రభాత సూర్య:**

**నల్గొండ జిల్లాలో అర్హతలేని వైద్యుల దందా ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా మారుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరైన వైద్య అర్హతలు లేకుండానే కొందరు క్లినిక్‌లు, ప్రథమ చికిత్స కేంద్రాల పేరుతో వైద్య సేవలు అందిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి వ్యవహారాలను అరికట్టాల్సిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎంతవరకు పర్యవేక్షిస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.**

టీజీఎంసీ తనిఖీల్లో 14మందిపై కేసులు తెలంగాణ వైద్య మండలి (టీజీఎంసీ) అధికారులు ఇటీవల జిల్లాలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అర్హతలు లేకుండా వైద్యం చేస్తున్నారనే ఆరోపణలపై 14 మందిపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం. దేవరకొండ, మిర్యాలగూడతో పాటు పలు ప్రాంతాల్లో ప్రథమ చికిత్స కేంద్రాల ముసుగులో అల్లోపతి వైద్యం చేస్తున్న వారిపై చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. గతంలో వైద్య సిబ్బందికి సహాయకులుగా పనిచేసిన కొందరు, తగిన వైద్య అర్హతలు లేకుండానే చికిత్సలు అందిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి, కమ్మగూడ గ్రామాలతో పాటు మండల కేంద్రంలోనూ అనుమతులు లేని వైద్య కేంద్రాలు, ప్రయోగశాలలు నిర్వహిస్తున్నారన్న సమాచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అయితే ఆయా కేంద్రాల అనుమతులు, నిర్వహణకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు పరిశీలించి స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

**జిల్లా వైద్యశాఖ పర్యవేక్షణ ఎక్కడ?**

నకిలీ వైద్యులపై వైద్య మండలి అధికారులు తనిఖీలు నిర్వహించి పోలీసులకు ఫిర్యాదు చేసే పరిస్థితి వస్తున్నప్పుడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిరంతర పర్యవేక్షణ ఎలా ఉందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉన్నవైద్య కేంద్రాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి,

మిగతా 2లో

## రైతుపై అనుచిత వ్యాఖ్యలు.. తహశీల్దార్ సస్పెన్షన్

గజ్వేల్: సిద్దిపేట జిల్లా గజ్వేల్ తహశీల్దార్ చిట్టంపల్లి స్వామిపై సస్పెన్షన్ వేటుపడింది. ఇటీవల ఓ రైతును ఉద్దేశించి తహశీల్దార్ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. "నువ్వింకా బతికే ఉన్నావా? పురుగుల మందు తాగలేదా?" అని మాట్లాడినట్లుగా ఉన్న వీడియో వైరలయింది. దీంతో తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలంటూ.. రైతులు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఆర్డీవో ప్రాథమిక నివేదిక ఆధారంగా తహసీల్దార్‌ను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆదేశించారు.

## దేశ గొంతుకను అణగదొక్కలేరు



శాంతియుతంగా నిరసన తెలిపేందుకు దిల్లీకి తరలివచ్చిన యువతపై దాడులు జరిగాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీఆరోపించారు. మనం కోరుకునే భారత్ ఇది కాదని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే ఈ నెల 12న పార్టీలు, వర్గాలకు అతీతంగా దేశమంతా కలిసి సుప్రీంకోర్టు వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు 'ఎక్స్' వేదికగా ప్రకటించారు."ప్రధాని మోదీ, అమిత్ షా, అజిత్ డొభాల్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌లు దేశ గొంతుకను అణగదొక్కలేరు. మమ్మల్ని భయపెట్టలేరు. వారు తప్పకోవాల్సిందే. ఓటు చోరీకి ముగింపు పలకాలని, 'సర్'ను నిలిపివేయాలని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేఐకి వినతిపత్రం ఇస్తాం. ప్రజాస్వామ్యాన్ని విశ్వసించి, రాజ్యాంగానికి కట్టుబడి ఉండేవారందరూ మాతో కలిసి రావాలి" అని రాహుల్ పిలుపునిచ్చారు.

## డ్రగ్స్ పెడ్లర్లకు అడ్డాగా గోవా

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



పనాజీ, నేటి ప్రభాత సూర్య: : గోవాలోని భూములు అన్యాక్రాంతమవుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. భాజపాతో ఇక్కడి ప్రజలు విసిగిపోయారని చెప్పారు. గోవా సీఎం ప్రమోద్ సావంత్ కాదు.. ప్రాపర్టీ సావంత్ అంటున్నారని వ్యాఖ్యానించారు. గోవా పర్యటనకు వెళ్లిన ఆయన.. అక్కడ ఏర్పాటు చేసిన 'గోయ్ రాఖోన్' యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దిల్లీలో నిరసనల వల్ల రాహుల్ గాంధీ రాలేకపోయారని, ఆయన ప్రతినిధిగా ఇక్కడికి వచ్చానని చెప్పారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ పేరుతో ప్రధాని మోదీ.. పేదల ఓట్లను తొలగిస్తున్నారని విమర్శించారు. పేదలు, దళితులు, మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారని మండిపడ్డారు. "గోవా యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మార్చారు. ఈ రాష్ట్రాన్ని డ్రగ్స్ పెడ్లర్ల అడ్డాగా మార్చారు. రెండుసార్లు గోవా ప్రజలు మోసపోయారు. మూడోసారి భాజపాను నమ్మి గోవా ప్రజలు మోసపోవద్దు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరం ఉంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## రియాద్ విమానాశ్రయంపై దాడులు.. ఖండించిన భారత్

**నేటి ప్రభాత సూర్య:** సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో అంతర్జాతీయ విమానాశ్రయంపై శనివారం జరిగిన దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. పౌర మౌలిక సదుపాయాలపై ఇటువంటి పునరావృత దాడులు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసింది. 'గత కొన్ని రోజులుగా రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై జరుగుతున్న దాడులు,

మిగతా 2లో



## మరణ వార్తను దీప్కేకు వెంటనే చెప్పాం



**వీడియో విడుదల చేసిన దిల్లీ పోలీసులు**

**దిల్లీ:** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు ఆయన నానమ్మ మరణవార్తను తెలియజేయలేదన్న ఆరోపణలను దిల్లీ పోలీసులు ఖండించారు. ఆ విషాద వార్తను అత్యంత సున్నితంగా ఆయనకు తెలియజేశామని, అంత్యక్రియలకు సొంత ఊరు వెళ్లేందుకు ప్రయాణ ఏర్పాట్లలో సాయం చేస్తామని కూడా చెప్పామన్నారు. ఈ మేరకు ఆదివారం ఓ వీడియోను విడుదల చేశారు. తన కుమారుడికి నానమ్మ మరణవార్తను చెప్పలేదని దీప్కే తల్లి ఆరోపించారు. సీజేపీ కూడా ఇదే తరహా ఆరోపణలు చేయడంతో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నేహా యాదవ్ విలేకరుల సమావేశంలో ఈ వీడియోను మీడియాకు ప్రదర్శించారు. సమాచారం అందిన వెంటనే దీప్కేకు నానమ్మ మరణవార్త గురించి, అంత్యక్రియలు జరిగే సమయం గురించి తెలియజేశామని నేహా యాదవ్ చెప్పారు. మానవతా దృక్పథంతో సొంతూరు వెళ్లేందుకు అవసరమైన సాయమూ అందిస్తామన్నారు. కానీ ఆ సహాయాన్ని తీసుకునేందుకు ఆయన నిరాకరించారని తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు కూడా అవకాశం కల్పించామన్నారు. జంతర్ మంతర్ వద్ద నిరసనకు వెళుతుండగా.. విమానంలో ఉండగానే దీప్కేను అదుపులోకి తీసుకున్నారు. మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచాక విడుదల చేశారు.




## ఎక్సైజ్ శాఖ నిబంధనలకు నీళ్లు..

### పరిమితికి మించిన పర్మిట్ రూమ్‌లు

### మర్రిగూడ మండల కేంద్రంలో మూడు వైన్ షాప్‌ల తీరు ఇదే





బార్లను తలపిస్తున్న పర్మిట్ రూములలోని సౌకర్యాలు

అయినా అటువైపు కన్నెత్తి చూడని ఎక్సైజ్ అధికారులు

పర్మిట్ రూములలో సిట్టింగ్ ఏర్పాటు చేయడానికి వీల్లేదని నిబంధనలు స్పష్టం

అయినా తమకేమీ పట్టదన్నట్లుగా వ్యవహరిస్తున్న వైన్ షాపుల యాజమాన్యం

2లో










# ఎక్సైజ్ శాఖ నిబంధనలకు నీళ్లు ..

## పరిమితికి మించిన పర్మిట్ రూమ్‌లు

### మర్రిగూడ మండల కేంద్రంలో మూడు వైన్ షాప్‌ల తీరు ఇదే

బార్లను తలపిస్తున్న పర్మిట్ రూములలోని సౌకర్యాలు
అయినా అటువైపు కన్నెత్తి చూడని ఎక్సైజ్ అధికారులు
పర్మిట్ రూములలో సిట్టింగ్ ఏర్పాటు చేయడానికి వీల్లేదని నిబంధనలు స్పష్టం
అయినా తమకేమీ పట్టదన్నట్లుగా వ్యవహరిస్తున్న వైన్ షాపుల యాజమాన్యం

**మర్రిగూడ /నేటి ప్రభాత సూర్య :**

మర్రిగూడ మండల కేంద్రంలోని మూడు వైన్ షాపుల యాజమాన్యాలు ఎక్సైజ్ శాఖ నిబంధనలకు నీళ్లొదిలి పరిమితికి మించిన పర్మిట్ రూమ్‌లను నిర్వహిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వైన్ షాపుల యాజమాన్యాలు పరిమితికి మించిన పర్మిట్ రూములను ఏర్పాటు చేయడాన్ని పరిశీలిస్తే, ఎక్సైజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టమవుతోందని వారు విమర్శిస్తున్నారు. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా పర్మిట్ రూమ్‌ల వద్ద మందుబాబుల సందడి కొనసాగుతుంది. కాసింత పొద్దు పోయిందంటే ప్రధాన రహదారి పైనే ఉన్న మూడు వైన్ షాప్ ల ముందునుండి స్థానికులు, ముఖ్యంగా మహిళలు నడవడానికి భయపడే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నిబంధనల ప్రకారం పర్మిట్ రూమ్ ఎంత ఉండాలి?!**

తెలంగాణ ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం, వైన్ షాపులకు అనుబంధంగా ఏర్పాటు చేసే పర్మిట్ రూమ్ కనీసం 20 చదరపు మీటర్లకు తగ్గకుండా, అలాగే 100 చదరపు మీటర్లకు మించకుండా ఉండాలని స్పష్టం చేస్తున్నాయి. కానీ మర్రిగూడ మండల కేంద్రంలోని మూడు వైన్ షాపులు ఈ నిబంధనలను బేఖాతరు చేస్తున్నాయి. గతంలో ఒక విద్యా సంస్థను నిర్వహించిన ప్రాంగణంలో ఒక వైన్ షాపు నిర్వహిస్తున్న యాజమాన్యం, తరగతి గదులను పర్మిట్ రూములుగా వినియోగిస్తోంది. అలాగే మిగిలిన రెండు వైన్ షాపులు కూడా తామేమి తక్కువ తినలేదన్నట్టుగా పోటీ పడి విశాలమైన పర్మిట్ రూమ్లను ఏర్పాటు చేసి, మందు బాబుల సేవలో తరిస్తున్నాయి. పర్మిట్ రూమ్‌లలో కూర్చునేందుకు కుర్చీలు లేదా బల్లలు ఏర్పాటు చేయడానికి వీల్లేదని నిబంధనలు స్పష్టం చేస్తున్నా వైన్స్ షాపులు యాజమాన్యం మాత్రం తమకు ఏమీ పట్టదన్నట్టుగా మందు బాబులకు సిట్టింగ్ ఏర్పాట్లలో పోటీ పడి సౌకర్యాలను కల్పిస్తున్నాయి. పర్మిట్ రూములలో మందుబాబులు నిలబడి మద్యం సేవించి, తక్షణమే నిష్క్రమించేలా చర్యలు తీసుకోవాలని నిబంధనలు చెబుతున్నాయి. కానీ అందుకు భిన్నంగా వైన్ షాపుల యజమానులు తమ వ్యాపారాన్ని పెంచుకోవడానికి ఎక్సైజ్ శాఖ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి, అధికారులను మేనేజ్ చేసి మందుబాబులకు సౌకర్యవంతమైన సిట్టింగ్ ఏర్పాట్లు, అవసరమైన ఫుడ్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాయి.

**నిబంధనలను ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు**

వైన్ షాపును ఆనుకుని ఉన్న పర్మిట్ రూమ్‌ల నిబంధనలు ఉల్లంఘిస్తే , ఎక్సైజ్ శాఖ అధికారులు లైసెన్స్‌ను తాత్కాలికంగా, అవసరమైతే శాశ్వతంగా రద్దు చేయవచ్చు. లేదంటే వారికి భారీ జరిమానాలు విధించే ఛాన్స్ ఉంది. చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవచ్చు. కానీ ఎక్సైజ్ అధికారులు మాత్రం వైన్ షాపుల యాజమాన్యాలు యాలు నిబంధనలు ఉల్లంగిస్తున్నప్పటికీ , తమకేమీ పట్టదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఈ అక్రమ పర్మిట్ రూమ్‌లను తొలగించి, నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



**హవ్వ.. పరిమితికి మించిన పర్మిట్ రూములా?**

“ మర్రిగూడ మండల కేంద్రంలోని మూడు వైన్ షాపులలో పరిమితికి మించిన పర్మిట్ రూములు ఏర్పాటు చేసి, యువత ను తాగుబోతులుగా మారుస్తున్నారని జిల్లా గౌడ యువజన సంఘం అధ్యక్షుడు పాలగోని రాజేష్ గౌడ్ అన్నారు . వైన్ షాపుల యాజమాన్యాలు బహాటంగానే నిబంధనలను ఉల్లంఘిస్తున్నప్పటికీ, జిల్లా ఎక్సైజ్ సూపర్ డెంట్ ఎందుకు స్పందించి చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తక్షణమే జిల్లా సూపరిండెంట్ స్పందించి వైన్ షాప్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ”

# నల్గొండలో నకిలీ వైద్యుల దందా!

▶ మొదటిపేజీ తరువాయి

అర్హతలు లేని వారు వైద్యం చేయకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. అయితే అధికారులు పట్టించుకోవడం లేదని, కొందరు అక్రమ వైద్య కార్యకలాపాలను కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి, తనిఖీల వివరాలు, తీసుకున్న చర్యలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**ఆసుపత్రుల్లో చట్టం అమలవుతోందా?**

జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్‌హోమ్‌లు, క్లినిక్‌లలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్ట నిబంధనలు అమలవుతున్నాయా అన్నది మరో కీలక ప్రశ్నగా మారింది. రోగులకు అందించే వైద్య సేవలు, చికిత్సకు సంబంధించిన ఖర్చులు, ఇతర అవసరమైన వివరాలు పారదర్శకంగా తెలియజేయాలని ప్రజలు కోరుతున్నారు. అనేక ఆసుపత్రుల్లో ఈ వివరాలు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చట్ట నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలను గుర్తించి చర్యలు తీసుకున్నారా? తనిఖీల్లో ఎన్ని లోపాలు బయటపడ్డాయి? నిబంధనలు పాటించని ఆసుపత్రులపై ఎలాంటి చర్యలు చేపట్టారు? అనే వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు వెల్లడించాల్సి ఉంది.

**ముందుగా డబ్బులు.. ఆ తర్వాతే వైద్యమా?**

కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగులను చేర్చుకునే సమయంలో ముందస్తుగా డబ్బులు చెల్లించాలని కోరుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు తక్షణ వైద్య సహాయం అందించడంలో నిర్లక్ష్యం జరగకుండా చూడాల్సిన అవసరం ఉంది. ఆసుపత్రుల నిర్వహణలో పారదర్శకత, రోగుల హక్కుల పరిరక్షణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

**పేదల ప్రాణాలకు రక్షణ కల్పించాలి**

కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే ఆర్థిక స్థోమత లేని పేదలు స్థానిక క్లినిక్‌లపై ఆధారపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అసలైన వైద్యులు ఎవరు? అర్హతలు లేనివారు ఎవరు? అన్నది గుర్తించడం సాధారణ ప్రజలకు కష్టంగా మారుతోంది. సరైన వైద్య పరిజ్ఞానం లేకుండా మందులు, యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు వినియోగిస్తే రోగుల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది. అందువల్ల జిల్లా వ్యాప్తంగా క్లినిక్‌లు, ప్రథమ చికిత్స కేంద్రాలు, ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రయోగశాలలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. అర్హతలు, అనుమతులను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## సీఈసీని కాపాడేందుకు ప్రజలతోనే యుద్ధమా?: సీజేపీ

▶ మొదటిపేజీ తరువాయి

వ్యక్తిని కాపాడేందుకు జరుగుతోందని విమర్శించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను రక్షించే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ పోరాటంలో తాము వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఢిల్లీలో శనివారం ఎమర్జెన్సీ తరహా పరిస్థితులు కనిపించాయని సీజేపీ నేత అశుతోష్ రాంకా విమర్శించారు. రైళ్లు, ఇంటర్నెట్ సేవలు నిలిపివేసి ప్రజలను ఇబ్బంది పెట్టారన్నారు. “గతంలో ఎమర్జెన్సీ గురించి విన్నాం.. ఇప్పుడు ప్రత్యక్షంగా చూశాం. జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడేందుకు మోదీ, అమిత్ షా ప్రయత్నిస్తున్నారు. ఆయన్ను కాపాడేందుకు దేశ ప్రజలతోనే యుద్ధం చేస్తున్నారు” అని వ్యాఖ్యానించారు.

**20 కేసులు నమోదు..**

ఢిల్లీలో శనివారం నాటి నిరసనలకు సంబంధించి 20 కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. భద్రతా సిబ్బందిపై దాడి, ప్రభుత్వ ఉద్యోగులను వారి విధులు నిర్వర్తించకుండా అడ్డుకోవడం వంటి ఆరోపణలపై కేసులు నమోదైనట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులపై దాడి, మహిళలను దుర్భాషలాడటం వంటి అభియోగాలపై అదుపులోకి తీసుకున్న నలుగురు వ్యక్తులపైనా కేసు నమోదు చేసినట్లు చెప్పారు. శనివారం నాటి ఘటనల్లో 15 మందికి పైగా పోలీసు సిబ్బంది గాయపడ్డారు.

## రియాద్ విమానాశ్రయంపై దాడులు.. ఖండించిన భారత్

▶ మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా అక్టోబర్ 10న జరిగిన దారుణమైన దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. అవి తక్షణమే ఆగిపోవాలి. ఈ దాడుల వల్ల ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగింది. ఎందరో ప్రజలు గాయాలపాలయ్యారు. సౌదీలో వీలైనంత త్వరగా శాంతి, సాధారణ పరిస్థితులు నెలకొంటాయని ఆశిస్తున్నాం’ అని భారత్ పేర్కొంది. 12కు చేరిన మృతులు.. సౌదీ లోని విమానాశ్రయంపై జరిగిన దాడిలో మృతుల సంఖ్య 12కు చేరగా ..300లకు పైగా ప్రజలు గాయాలపాలయ్యారని అధికారులు వెల్లడించారు. మృతులలో నలుగురు సౌదీ పౌరులతో పాటు ఇద్దరు బంగ్లాదేశీయులు, పాలస్తీనా, అమెరికా, ఈజిప్ట్, జోర్డాన్, సిరియా, సూడాన్ దేశస్థులు ఉన్నట్లు తెలిపారు. హూతీలే ఈ దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ దాడిలో ఎయిర్‌పోర్టులోని పలు విమానాలు కూడా ధ్వంసమయ్యాయన్నారు.

## వైల్డ్‌లైఫ్ పార్క్ ఎన్‌క్లోజర్‌లోకి దూకిన వ్యక్తి.. పులి దాడిలో మృతి..!



పులి ఎన్‌క్లోజర్‌లోకి దూకిన వ్యక్తి ఆ క్రూర మృగం దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఇంగ్లాండ్‌లోని యార్క్‌షైర్ వైల్డ్‌లైఫ్ పార్క్‌లో చోటుచేసుకుంది. శనివారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఓ వ్యక్తి సిబ్బంది కళ్లుగప్పి పులి ఎన్‌క్లోజర్‌లోకి ప్రవేశించాడు. దీంతో పులి ఒక్కసారిగా అతడిపై దూకి తీవ్రంగా గాయపర్చింది. అతడిని కాపాడడానికి సిబ్బంది ఎంత ప్రయత్నించినప్పటికీ లాభం లేకుండా పోయింది. పులి దాడిలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడికి సంబంధించిన వివరాలను అధికారులు వెల్లడించలేదు. ఘటన నేపథ్యంలో ఆదివారం వైల్డ్‌లైఫ్ పార్క్‌ను మూసివేశారు. ఈ ఘటనలో పులిపై కాల్పులు జరిపినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని.. అది ఎన్‌క్లోజర్‌లోనే ఉందని వైల్డ్‌లైఫ్ పార్క్ యాజమాన్యం వెల్లడించింది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిపింది.

# ఎమ్మార్వో గారూ.. ఇదెక్కడి న్యాయం?

## నిబంధనలు పేదలకేనా.. స్థిరాస్తి వ్యాపారులకు వర్తించవా?

- పేదల ఇళ్ల పట్టాలు రద్దు.. రియల్ లేఅవుట్‌కు రాచబాటా?”
- కేజీబీవీ పేరుతో నిర్మించిన రోడ్డు ఎవరికి ప్రయోజనం?
- ఎమ్మార్వో గారు ఇదెక్కడి విడ్డూరం...!
- స్థిరాస్తి వ్యాపారులపై సానుకూల వైఖరి ఎందుకు?
- నిబంధనలకు వారేమైనా అతీతులా?





**మర్రిగూడ /నేటి దిక్సూచి :** మర్రిగూడ మండల కేంద్రంలోని సర్వే నెంబర్లు 283 పీ, 284 పీ లోని ఏడు ఎకరాలలో అభివృద్ధి చేసిన స్థిరాస్తి వ్యాపారుల పట్ల మండల తహసిల్దార్ సానుకూల వైఖరిని ప్రదర్శిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో సర్వే నెంబర్ 281లో 70 పేద కుటుంబాలకు 60 గజాల చొప్పున ఇళ్ల స్థలాలను కేటాయించారు. సకాలంలో ఇళ్లను నిర్మించుకోలేదన్న కారణంగా వారికి ఇచ్చిన పట్టాలను రెవెన్యూ అధికారులు రద్దు చేశారు. తమ ఇచ్చిన పట్టాలను పునరుద్ధరించి ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అధికారులు విన్నవించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలం పక్కనే ఉన్న ఏడెకరాలలో స్థిరాస్తి వ్యాపారులు లేఔట్ అభివృద్ధి చేశారని తెలిపారు. తమ లేఔట్ నుంచి ప్రధాన రహదారికి అనుసంధానంగా రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడానికి మధ్యలో ప్రభుత్వ ఉందని పేర్కొన్నారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ ) విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రోడ్డు ఉన్నప్పటికీ, స్థిరాస్తి వ్యాపారులకు లబ్ధి చేకూర్చేందుకే కేజీబీవీ విద్యార్థుల కోసమని ప్రభుత్వ స్థలం నుంచి మరొక రోడ్డు నిర్మించారని వివరించారు. ఈ రోడ్డును తమ లే ఔట్ రోడ్డుగా పేర్కొంటూ స్థిరాస్తి వ్యాపారులు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ( హెచ్ఎండిఏ) ప్లానింగ్ విభాగం నుంచి అనుమతులను పొందారన్నారు. ఇలా పబ్లిక్ రోడ్డును చూపించి స్థిరాస్తి వ్యాపారులు తమ లేఅవుట్ కు అనుమతులను పొందడం నిబంధనలకు విరుద్ధమని తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లినా ఆయన పెద్దగా పట్టించుకోలేదన్నారు. పబ్లిక్ రోడ్ ఎవరైనా ఉపయోగించుకోవచ్చునని పేర్కొన్నారని వెల్లడించారు. హెచ్ఎండిఏ నుంచి లేఅవుట్ అనుమతి కోసం దరఖాస్తు చేసుకునే స్థిరాస్తి వ్యాపారులు, ప్రధాన రహదారికి అనుసంధానంగా రోడ్డు నిర్మాణంతో పాటు, డ్రైనేజీ, అంతర్గత రోడ్ల నిర్మాణం, విద్యుత్ లైన్ల ఏర్పాటు వంటి మౌలిక వసతులను కల్పించాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. కానీ దానికి భిన్నంగా లే ఔట్ నుంచి ప్రధాన రహదారికి రోడ్డు నిర్మాణం చేపట్టని స్థిరాస్తి వ్యాపారులకు మండల తహసిల్దార్ మద్దతుగా మాట్లాడటం విస్మయాన్ని కలిగిస్తోంది.





సంపాదకీయం

# విద్యుత్ భారం ఎవరి బాధ్యత?

## వినియోగదారుడిదే ఎందుకు?

విద్యుత్ మన నిత్యజీవితంలో విడదీయలేని అవసరంగా మారింది. ఇల్లు, వ్యవసాయం, పాఠశాల, ఆసుపత్రి, పరిశ్రమ, వ్యాపారం..ఏ రంగమైనా విద్యుత్ లేకుండా ముందుకు సాగడం కష్టం. అందుకే విద్యుత్ సరఫరా కేవలం ఒక వ్యాపార సేవ కాదు; అది ప్రజల జీవన ప్రమాణాలతో ముడిపడిన మౌలిక సేవ.

అయితే విద్యుత్ బిల్లు పెరిగినప్పుడల్లా ఒక సాధారణ ప్రశ్న తలెత్తుతుంది.

విద్యుత్‌ను సక్రమంగా వినియోగించి, బిల్లును సమయానికి చెల్లించే వినియోగదారుడిపైనే సంస్థల నిర్వహణ లోపాల భారం ఎందుకు పడాలి?

ఇటీవల తెలంగాణలో రెండు విద్యుత్ పంపిణీ సంస్థలకు గత సంవత్సరాల ఆదాయ లోటు, విద్యుత్ కొనుగోలు వ్యయాల సర్దుబాటు పేరుతో భారీ మొత్తాన్ని వసూలు చేసేందుకు అనుమతి లభించింది. వ్యవసాయ రంగానికి సంబంధించిన కొంత మొత్తాన్ని ప్రభుత్వం భరించనుండగా, మిగిలిన భారాన్ని గృహ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారుల నుంచి వసూలు చేయనున్నారు.

### ట్రూ-అప్ అంటే ఏమిటి?

సులభంగా చెప్పాలంటే——ఒక సంవత్సరానికి విద్యుత్ కొనుగోలు, నిర్వహణ తదితర ఖర్చులను ముందుగా అంచనా వేస్తారు. తరువాత వాస్తవంగా ఎంత ఖర్చయిందో లెక్కలు పరిశీలిస్తారు. అంచనా కంటే వాస్తవ ఖర్చు ఎక్కువైతే ఆ తేడాను తరువాతి కాలంలో వినియోగదారుల నుంచి వసూలు చేసే విధానాన్ని ట్రూఅప్ అంటారు. ఈ విధానం స్వతహాగా తప్పు కాదు. వాస్తవ ఖర్చును లెక్కల్లో సరిచేయడం అవసరమే. కానీ ఆ అదనపు ఖర్చు ఎందుకు వచ్చింది? దానికి ఎవరి బాధ్యత? ఖర్చు నియంత్రించడానికి ఏ చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలకు సమాధానాలు కూడా ప్రజలకు తెలియాలి.

లేకపోతే ట్రూఅప్ అనేది లెక్కల సర్దుబాటు కాకుండా లోపాల భారాన్ని వినియోగదారుడిపైకి నెట్టే సాధనంగా మారే ప్రమాదం ఉంది.

విద్యుత్ కొనుగోలులో ముందస్తు ప్రణాళిక అవసరం విద్యుత్ డిమాండ్ ఎప్పుడూ ఒకే విధంగా ఉండదు. ఎండలు, వర్షాభావం, వ్యవసాయ అవసరాలు, పరిశ్రమల వినియోగం వంటి అంశాలు విద్యుత్ డిమాండ్‌ను ప్రభావితం చేస్తాయి.

అందువల్ల విద్యుత్ పంపిణీ సంస్థలు భవిష్యత్ అవసరాలను శాస్త్రీయంగా అంచనా వేయాలి. దీర్ఘకాలిక కొనుగోలు ఒప్పందాలు, అందుబాటులో ఉన్న విద్యుత్ వనరులు, పునరుత్పాదక విద్యుత్ అవకాశాలు, నిల్వ సామర్థ్యం వంటి అంశాలపై సమగ్ర ప్రణాళిక ఉండాలి.

అత్యవసర సమయంలో ఖరీదైన విద్యుత్‌ను అధికంగా కొనుగోలు చేసి, ఆ నిర్ణయం వల్ల ఏర్పడిన అదనపు భారాన్ని తరువాత వినియోగదారుడిపై వేయడం సరైన విధానం కాదు.



### పంపిణీ నష్టాలను తగ్గించకపోతే భారం తప్పదు

విద్యుత్ ఉత్పత్తి చేసినంత మాత్రాన ప్రజలకు చేరదు. ప్రసారం, పంపిణీ సమయంలో సాంకేతిక నష్టాలు ఉంటాయి. విద్యుత్ దొంగతనాలు, పాత పరికరాలు, సామర్థ్యం లేని వ్యవస్థలు, మీటరింగ్ లోపాలు కూడా నష్టాలను పెంచుతాయి.

ఈ నష్టాలను తగ్గించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి.

స్మార్ట్ మీటర్లు, సమర్థవంతమైన పంపిణీ వ్యవస్థలు, విద్యుత్ ప్రవాహాన్ని పర్యవేక్షించే ఆధునిక పద్ధతులు, లోపాలను ముందుగానే గుర్తించే వ్యవస్థలు వంటి వాటిని విస్తృతంగా ఉపయోగించాలి.

నష్టం జరిగాక డబ్బు వసూలు చేయడం కంటే, నష్టం జరగకుండా చూడడం శాస్త్రీయ నిర్వహణ.

### ఉచిత విద్యుత్‌కు కూడా పారదర్శక లెక్కలు అవసరం

వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించడం ఒక ప్రభుత్వ విధాన నిర్ణయం. రైతులకు దాని వల్ల ప్రయోజనం ఉంది. అయితే ఉచిత విద్యుత్ అంటే విద్యుత్‌కు ఖర్చే లేదని కాదు.

ఆ ఖర్చును ప్రభుత్వం సకాలంలో పంపిణీ సంస్థలకు చెల్లించాలి. వినియోగాన్ని శాస్త్రీయంగా అంచనా వేయడానికి తగిన కొలతలు, లెక్కలు ఉండాలి. ప్రజలకు ఉచితం కావచ్చు; కానీ ప్రభుత్వ లెక్కల్లో అది ఖర్చే.

ఆ ఖర్చుకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. లేదంటే డిస్కమ్‌ల ఆర్థిక పరిస్థితి బలహీనమై, చివరికి ఇతర వినియోగదారులపై భారం పడుతుంది.

### ప్రభుత్వ బకాయిలు కూడా సమస్యే

ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలు వినియోగించిన విద్యుత్‌కు సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లించకపోతే పంపిణీ సంస్థలపై నగదు కొరత ఏర్పడుతుంది.

అప్పుడు విద్యుత్ కొనుగోలు కోసం అప్పులు చేయాల్సి రావచ్చు. అప్పులపై వడ్డీ పెరుగుతుంది. ఆర్థిక సమస్య మరింత తీవ్రమవుతుంది.

కాబట్టి ప్రభుత్వం ఒకవైపు విద్యుత్ సబ్సిడీలు ప్రకటిస్తూ, మరోవైపు ప్రభుత్వ సంస్థల బకాయిలను పేరుకుపోనివ్వడం సరికాదు.

ప్రభుత్వం తన బకాయిలను సమయానికి చెల్లించడం కూడా విద్యుత్ రంగ సంస్కరణల్లో ఒక ముఖ్యమైన భాగం.

పరిష్కారం బిల్లు పెంచడమే కాదు.

విద్యుత్ రంగంలో సంస్కరణలు అంటే కేవలం విద్యుత్ ధరలను పెంచడం కాదు.

సంస్కరణ అంటే..

విద్యుత్ కొనుగోళ్లలో పారదర్శకత

దీర్ఘకాలిక ప్రణాళిక

పంపిణీ నష్టాల తగ్గింపు

విద్యుత్ దొంగతనాల నియంత్రణ

ఖచ్చితమైన మీటరింగ్

ప్రభుత్వ బకాయిల సకాలంలో చెల్లింపు

సబ్సిడీలకు సమయానుకూల నిధులు

డిస్కమ్‌లలో సమర్థవంతమైన నిర్వహణ

ప్రజలకు స్పష్టమైన లెక్కలు

ప్రతి నిర్ణయానికి జవాబుదారీతనం.

ఇవన్నీ కలిసినప్పుడే విద్యుత్ రంగం ఆర్థికంగా ఆరోగ్యంగా ఉంటుంది.

వినియోగదారుడికి కూడా అవగాహన అవసరం ప్రజలు కూడా తమ విద్యుత్ బిల్లును కేవలం చెల్లించాల్సిన కాగితంగా చూడకూడదు. అందులో వినియోగించిన యూనిట్లు, స్థిర చార్జీలు, ఇతర సర్దుబాట్లు, అదనపు వసూళ్లు ఏమిటో తెలుసుకోవాలి.

బిల్లులో అనుమానాస్పద మార్పులు కనిపిస్తే సంబంధిత అధికారులను ప్రశ్నించాలి. వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలి. అదే సమయంలో విద్యుత్‌ను వృథా చేయకుండా వినియోగించడం, అవసరమైన చోట శక్తి సామర్థ్య పరికరాలను ఉపయోగించడం ప్రతి పౌరుడి బాధ్యత.

విద్యుత్ ప్రజా వనరు.. బాధ్యత కూడా ప్రజలదే, ప్రభుత్వానిదీ

విద్యుత్ రంగం బలంగా ఉండాలంటే ప్రభుత్వం, డిస్కమ్‌లు, వినియోగదారులు.. మూడు వర్గాలూ తమ బాధ్యతలను నిర్వర్తించాలి.

కానీ ఒక వర్గం చేసిన తప్పులకు సంబంధం లేని మరో వర్గాన్ని శిక్షించడం మాత్రం సమర్థనీయం కాదు.

డిస్కమ్‌ల నిర్వహణలో లోపం ఉంటే దాన్ని సరిచేయాలి.

విద్యుత్ కొనుగోళ్లలో లోపం ఉంటే బాధ్యత నిర్ణయించాలి.

ప్రభుత్వ బకాయిలు ఉంటే వాటిని చెల్లించాలి.

సబ్సిడీ ప్రకటిస్తే నిధులను సకాలంలో విడుదల చేయాలి.

అన్నీ చేసిన తరువాత కూడా వాస్తవంగా ఏర్పడిన వ్యయాన్ని సక్రమమైన నియంత్రణ విధానం ద్వారా సర్దుబాటు చేయాల్సి వస్తే, అది ప్రజలకు పూర్తిగా వివరించాలి.

లెక్కల్లో పారదర్శకత లేకుండా వసూళ్లు ప్రజల్లో అనుమానాలను పెంచుతాయి.

విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడం అంటే ప్రజలపై కొత్త కొత్త భారాలు మోపడం కాదు.

ప్రజాధనాన్ని సమర్థంగా వినియోగించడం, వృథాను అరికట్టడం, సంస్థలను జవాబుదారులుగా మార్చడం, శాస్త్రీయ ప్రణాళికతో విద్యుత్ వ్యవస్థను నడపడం.

ప్రజలు బిల్లులు చెల్లించాల్సిందే.

కానీ ప్రజలు ప్రశ్నించే హక్కును కూడా వినియోగించాలి.

“విద్యుత్ బిల్లు చెల్లించాం..లెక్క కూడా చెప్పండి” అనే ప్రశ్న ప్రజాస్వామ్యంలో ప్రతి వినియోగదారుడి హక్కు.



కె.బి. ధర్మ ప్రకాష్
జన విజ్ఞాన వేదిక,
తెలంగాణ
9989732423

# దళారులకు చెక్

## రఘునాథపల్లెలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నేటి ప్రభాత సూర్య వరంగల్ జిల్లా ఇంచార్జ్:** రైతులకు మద్దతు ధర కల్పించి, దళారుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో రఘునాథపల్లె గ్రామంలో శనివారం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎడ్ల వెంకటయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ మర్రి సుధీర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, గ్రామ ఐక్య సంఘం, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ ఐకేపీ కొనుగోలు కేంద్రాలకే తీసుకువచ్చి మద్దతు ధరతో పాటు ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో కొనుగోలు కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

# రామచందర్ రావుకు పొన్నం సవాల్..

## బాధితులను తీసుకొస్తా..



తెలంగాణలో ఓటర్ల జాబితా వివాదంపై రాజకీయ వేడి పెరుగుతోంది. ఓటు హక్కు కోల్పోయిన బాధితులను ఆధారాలతో సహా తీసుకొచ్చి చూపిస్తానంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. తేదీ, సమయం చెప్పండి.. ఎన్నికల సంఘం రికార్డులతో సహా వాస్తవాలను నిరూపిస్తా అని ప్రకటించారు. పోలీసు బలగాలతో అరెస్టులు చేయించడం కాదని, ఓట్లు తొలగించబడ్డాయని చెబుతున్న బాధితులను నేరుగా తీసుకొచ్చి చూపిస్తానని అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పొన్నం.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేపీ నేతలపై మండిపడ్డారు. 'సర్'పై సంచలన ఆరోపణలు చేశారు. తన ఓటును కూడా తొలగించేందుకు ప్రయత్నం జరిగిందని పొన్నం తెలిపారు. తన తండ్రి పేరు సత్తయ్య, సత్యనారాయణ గౌడ్ అని వేర్వేరుగా ఉండటాన్ని సాకుగా చూపించారని ఆరోపించారు. తెలంగాణ వ్యాప్తంగా 70 లక్షల ఓట్లు తొలగించారు. ముఖ్యంగా బీజేపీకి వ్యతిరేకంగా ఉండే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఓట్లనే తొలగించారని విమర్శించారు. పేదలు, వృద్ధులు, నిరక్షరాస్యులు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును నిరూపించుకునేందుకు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని మంత్రి అన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడికే ఇబ్బందులు ఎదురైతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో మొత్తం ఎన్ని ఓట్లు తొలగించారు? వాటిలో అనర్హుల ఓట్లు ఎన్ని? పొరపాటున అర్హుల ఓట్లు ఎన్ని తొలగిపోయాయి? అనే వివరాలను స్పష్టమైన లెక్కలతో బయటపెట్టాలని పొన్నం డిమాండ్ చేశారు. ఓటు హక్కుపై ప్రశ్నించే వారిని కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్యానించారు.

# ఢిల్లీలో మరోసారి ఉద్రిక్తతలు.. ఆందోళనకారుల అరెస్ట్



దేశరాజధానిలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. సీఈసీకి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. కన్నాట్ ప్లేస్‌లో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాలు నిరసన చేపట్టడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలపై భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వెల్లడించారు. సోమవారం సాయంత్రం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను కలవనున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలు, ఓట్ల తొలగింపుపై జోక్యం చేసుకోవాలని సీజేఐకి విజ్ఞప్తి చేయనున్నట్లు ఖర్గే పేర్కొన్నారు. శనివారం ఢిల్లీలో అప్రకటిత అత్యవసర పరిస్థితి ఏర్పడిందని.. నేడు కూడా అది కొనసాగుతోందని విమర్శలు గుప్పించారు. 'శనివారం ప్రధాని, హోంమంత్రి కలిసి ఢిల్లీలో గందరగోళం సృష్టించారు. 32వేల మంది పోలీసులు, 7,500 మంది సీఆర్పీఎఫ్ సిబ్బందిని మోహరించారు. యువత ఆందోళన పట్ల ప్రభుత్వం భయపడుతోందనడానికి ఈ చర్యలే నిదర్శనం. ఢిల్లీలో వారు విధించిన ఆంక్షలు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. ప్రజాస్వామ్యాన్ని, ప్రజల రాజ్యాంగ హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మా పోరాటం కొనసాగుతుంది' అని ఖర్గే పేర్కొన్నారు.

# సరికొత్త ఆలోచనలు కావాలి

## పెద్ద లక్ష్యాలతో యువత ముందుకెళ్లాలి

## దేశంలో అనేక అవకాశాలు వేచి ఉన్నాయి

## చెన్నైలో ప్రధాని నరేంద్ర మోదీ

**చెన్నై:** యువత, విద్యార్థుల కోసం దేశంలో విస్తృత అవకాశాలు వేచి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆదివారం తమిళనాడు వచ్చిన ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చెన్నైలోని జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ పాఠశాల స్వర్ణోత్సవాల్లో పాల్గొని కీలకోపన్యాసం చేశారు. 'సరికొత్త ఆలోచనలు కావాలి. అవి దేశ, యావత్ ప్రపంచ సమస్యలకు పరిష్కారం చూపేవిగా మారాలి. ప్రస్తుతం దేశంలో అనేక అవకాశాలున్నాయి. ఇప్పుడు సమయం విద్యార్థులదేనని మనం అర్థం చేసుకోవాలి. విద్యార్థులు, యువత పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగాలి' అని పిలుపునిచ్చారు.

చెన్నై పర్యటనలో రోడ్ షో నిర్వహించిన ప్రధాని పూందమల్లివడపళని మార్గంలో మెట్రో రైళ్ల సేవలను తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టేషన్ కౌంటర్‌లో టికెట్ కొనుగోలు చేసి రైలులో ప్రయాణించారు. వివిధ స్టార్టప్‌ల ప్రతినిధులతో మెట్రో రైలు కోచ్‌లోనే మాట్లాడారు. అనంతరం ఐఐటీ మద్రాస్‌లో బ్రెయిన్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సెంటర్ పరిశోధనల్లో భాగంగా 100 మంది మనుషుల మెదళ్లను కణజాల స్థాయి రెజల్యూషన్‌తో మ్యాపింగ్ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పక్షవాతం (ఇస్కీమిక్) స్ట్రోక్‌తో ప్రభావితమైన మెదడు అట్లాస్‌తో సీస్ట్రోక్‌ను విడుదల చేశారు. ఐఐటీ మద్రాస్‌లోనే జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తమిళనాడుకు సంబంధించి రూ.13 వేల కోట్ల విలువైన పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను ముఖ్యమంత్రి విజయ్‌తో కలిసి చేశారు. రాష్ట్ర గవర్నర్ ఆర్వీ ఆర్లేకర్, కేంద్ర సహాయమంత్రి ఎల్.మురుగన్, రాష్ట్ర మంత్రులు ఎన్.ఆనంద్, సెంగొట్టైయన్, పి.వెంకటరమణన్ తదితరులున్నారు.



# అధికార పార్టీని వీడి ప్రతిపక్షంలో చేరికలు

## మునుముందు కాలి కానున్న కాంగ్రెస్... ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి





కొత్తూరు, ప్రభాత సూర్య (అక్టోబర్ 11): అధికార కాంగ్రెస్ పార్టీని వీడి ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ లో చేరికలు. సాధారణంగా ఆహ్వానించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి. షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ వనం బాలరాజ్ ఆధ్వర్యంలో కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్, వనం రవితో పాటు మరి కొంతమందికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. మునుముందు కాంగ్రెస్ పార్టీ ఖాళీ కావడం ఖాయం. బిఆర్ఎస్ పార్టీ కి క్షేత్రస్థాయిలో కార్యకర్తల బలమని, మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్ పార్టీలోకి సంతోషకరం. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభి వృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో చేరుతు న్నట్లు ఆయన ప్రకటించారు. పార్టీలో చేరిన పాముల రమేష్, వన్నం రవి, పాముల శేఖర్, పాముల మధవులు, పాముల మహేష్, పాముల కృష్ణ, పాముల మురళి, పాముల కృష్ణ, పాముల శివ, కందినవనం నవీన్ కుమార్, కందివనం సత్తయ్య, గ్రా చంద్రయ్య, గ్రా శ్రీధర్, గ్రా సత్యనారాయణ, పాముల శ్రవణ్, పాముల రాజు, పాముల శివ, పాముల గోపా ల్, పాముల భాస్కర్, పాముల వీరేష్, మోకర్ల శివ, మోకర్ల బాలరాజు, మోకర్ల రాకేష్, రాయికల్ శంకర్, పాముల రవి, కందివనం శివశంకర్, కందివనం నందు, వన్నం రవి, వన్నం బాలరాజ్, వన్నం వీరేందర్, వన్నం మహేష్, వన్నం విష్ణు, వన్నం మహేందర్, వన్నం నాగార్జున, వన్నం శ్రీధర్, దేవరి విన య్, దేవరి అజయ్, వి మహేష్, కోట నవీన్, కోట ప్రవీణ్, కోట శ్రీకాంత్, కోట నవీన్, కోట చింటూ, గడ్డమీది మల్లేష్, వన్నం శ్రీను, వన్నం కుమార్, అశోక్, బ్యాగర జశ్వంత్, తెలుగు పవ న్, కావాలి సందీప్, పలుగుట్ట అక్షిత, విజయ్ కుమార్, కావాలి నారాయణ ఎండీ పాషా తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో వన్నం బాలరాజ్,వన్నం బీరయ్య, బ్యాగరి రాజు, కుమ్మరి పోచయ్య, పలుగుట్ట మల్లయ్య పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భక్తి భావం అవలంబించాలి





ఎమ్మెల్సీ నాగరి కుంట నవీన్ కుమార్ రెడ్డి... మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం.. పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్

కొత్తూరు, ప్రభాత సూర్య (అక్టోబర్ 11): ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్సీ నాగరి కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇప్పల కట్ట వద్ద శ్రీశ్రీశ్రీ హరిబాలనంద దాసు గారి ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ,జంట నాగుల, పోతరాజు బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిఒ క్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు శివ చారి,సాగర్,అనిల్,కమిటీ సభ్యులు మాసుల అంజయ్య ముదిరాజ్, మాసుల లక్ష్మయ్య ముదిరాజ్,ఇప్పల రమేష్,ఇప్పల గిరి ముదిరాజ్,నరసింహ ముదిరాజ్,ఇప్పల కుమార్ ముదిరాజ్, ఇప్పల ఆంజనేయులు, ఇప్పల సురేష్ ముదిరాజ్,ఇప్పల వెంకటేష్ ముదిరాజ్, లింగం ముదిరాజ్, వెంకట్, సురేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాఫ్రికా పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న మంత్రి సీతక్కకు స్వాగతం పలికిన ములుగు డిసిసి అధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి





నేటి ప్రభాత సూర్య / ములుగు జిల్లా బ్యూరో 11- అక్టోబర్ :- దక్షిణాఫ్రికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదివారం హైదరాబాద్ చేరుకు న్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ అంతర్జా తీయ విమానా శ్రయానికి చేరుకున్న మంత్రి సీతక్కకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ములుగు జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. మంత్రి సీతక్కకు స్వాగతం పలికేందుకు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విమానాశ్రయానికి తరలివచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఉపా ధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛము అందజేసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దక్షిణాఫ్రికా పర్యటన ముగించుకుని స్వ దేశానికి తిరిగి వచ్చిన మంత్రి సీతక్కకు పార్టీ శ్రేణులు, ములుగు నాయకులు, కార్యకర్తలు, అభిమానులుస్వా గతం పలకడం విమానాశ్రయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# కళాశాల ఫీజు చెల్లించే స్థోమత లేక చదువు కొనసాగించలేని విద్యార్థినికి కేటీఆర్ సహాయం



నేటి ప్రభాత సూర్య/ ములుగు జిల్లా బ్యూరో 11-అక్టోబర్ పేదరికం కారణంగా చదువుకు దూరమవుతున్నానంటూ ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తం చేసిన గిరిజన విద్యార్థినికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. తాడ్వాయి మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన పెనుక విశ్వనాథం కుమార్తె శృతి రోజువారీ కూలి చేసే తల్లిదండ్రుల కష్టంతో కొడంగల్ అగ్రికల్చరల్ కాలేజీలో బీఎస్సీ సీటు సాధించింది. అయితే కళాశాల ఫీజు చెల్లించే స్థోమత లేక చదువు కొనసాగించలేనని ఆమె సోషల్ మీడియా ద్వారా ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయం కేటీఆర్ దృష్టికి వెళ్లడంతో స్పందించిన ఆయన శృతి చదువు బాధ్యత తీసు కుంటానని హామీ ఇచ్చారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కాకులమ ర్రి లక్ష్మణ్ బాబు శృతి ఇంటికి వెళ్లి రూ. 50 వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం కేటీఆర్ స్వయంగా శృతికి ఫోన్ చేసి మాట్లా డారు. ఏం భయపడ వద్దని నీ చదువు బాధ్యత నాది, ధైర్యంగా చదువుకో, చదువుకుని నీలాం టి పేద పిల్లలకు నువ్వు సాయం చేయాలి అంటూ భరోసా కల్పించారు. పేద విద్యార్థిని చదువుకు అండగా నిలిచిన కేటీఆర్,ఆర్థిక సాయం అందించిన లక్ష్మణ్ బాబుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఏటూర్ నాగారం సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత,తాడ్వాయి మండలం అధ్యక్షులు దండుగల మల్లయ్య, కాకులమర్రి ప్రదీప్ రావు, తుమ్మ మల్లారెడ్డి, కూనూరు అశోక్ గౌడ్, తాడూరి రఘు,ఎండి ఖాజా పాషా, కర్ర రవీందర్,పులుసం పురుషో త్తం, రామాలయం గుడి చైర్మన్ దన్నపునేని కిరణ్, రఫిక్, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజరావు, వావిలాల ముత్తయ్య, కొండా యి చిన్ని, తాళ్ల పెల్లి మోహన్, బాస శరత్, తదితరులు పాల్గొన్నారు.



# రామప్ప దేవాలయంను సందర్శించిన పోర్చుగల్ దేశస్తురాలు



నేటి ప్రభాత సూర్య/ములుగు జిల్లా బ్యూరో

మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను సందర్శించిన పోర్చుగల్ దేశస్తురాలు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్‌లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రామప్ప దేవాలయం చరిత్ర ను శిల్పకళా వైభవాన్ని టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వారికి వివరించారు. వారివెంట ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలిసులు అరుణ్ కుమార్, శ్రీనివాస్ ,శ్రీకాంత్, భద్రు దేవాదా య,పురావస్తు, టూరిజంశాఖల సిబ్బంది ఉన్నారు.

# దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: సర్పంచ్ బిల్లా యాదగిరి





నేటి ప్రభాత సూర్య వరంగల్ జిల్లా ఇంచార్జ్ వేలేరు మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని వేలేరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రతి ఇంట ఆనందం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియా లని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీనివాస్, సురేష్, భరత్, కిరణ్, మహేష్, వేద పండితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రకాళి దర్శనానికి గంటల నిరీక్షణ.. పరిచయస్తులకు మాత్రం వేగవంతం





నేటి ప్రభాత సూర్య వరంగల్ జిల్లా ఇంచార్జ్ శరన్నవరాత్రి తొలి రోజున వరంగల్ భద్రకాళి ఆలయంలో భక్తుల రద్దీతో సామాన్య భక్తులు దర్శనం కోసం మూడు గంటల వరకు వేచి చూడాల్సి వచ్చిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిచయాలు ఉన్నవారికి మాత్రం తక్కువ సమయంలో దర్శనం కల్పిస్తున్నారనే ఆరోపణలు వినిపించాయి. రద్దీ నియంత్రణలో లోపాలు కనిపించాయని, ప్రవేశం--నిష్క్రమణకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేసి దర్శన వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలని భక్తులు ఆలయ అధికారులను కోరుతున్నారు.

# రామప్పకు పూర్వ వైభవం,భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్న, ఈవో భాస్కర్ సేవలు అభినందనీయం

- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్





నేటి ప్రభాత సూర్య / ములుగు జిల్లా బ్యూరో 11-అక్టోబర్:- రామప్ప ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్ భక్తి భావంతో పాటు అరుదైన సేవా దృక్పథం కలిగిన అధికారి అని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ కొనియాడారు. ఆదివారం యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడమైన పాలంపేట లోని రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్న బాదం ప్రవీణ్ రామప్ప ఆలయ కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ వందల ఏళ్ల నాటి రామప్ప ఆలయ ప్రధాన సోమసూత్ర ద్వార సమస్యను భారత పురావస్తు శాఖతో సమన్వయం చేసుకుని కేవలం ఐదు నెలల్లో పరిష్కరించడం మామూలు విషయం కాదన్నారు. దాతల సహకారంతో భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న పనులు ఎంతో అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో నిబద్ధత,అలసత్వం లేని పనితీరు, వృత్తి పట్ల అంకితభావం భాస్కర్ ప్రత్యేకత అని, ఇదే స్ఫూర్తితో రామప్ప ఆలయ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ఉన్నత అధికారిగా పేరు తెచ్చుకోవాలని బాదం ప్రవీణ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్,జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొమురవెల్లి రమేష్, రెడ్ క్రాస్ కోశాధికారి శిరుప సతీష్, రైస్ మిల్లర్స్ సంఘ కోశాధికారి ఎలగందుల మోహన్, ఉపాధ్యక్షులు అక్కల రఘు ఉత్తమ్, ములుగు ఆవోపా అధ్యక్షులు కొండ్లె కృష్ణమూర్తి, వ్యాపారవేత్తలు అక్కినపల్లి ప్రభాకర్, ఇమ్మడి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# టూత్‌పేస్ట్‌తో పళ్లేకాదు.. ఇవి కూడా ..!



మన పళ్లను తళతళ మెరిపించడమే కాదు.. ఇంకా చాలా పనులే చేస్తుంది. టూత్‌పేస్ట్ ఇంకా ఎన్ని రకాలుగా వాడుకోవచ్చు.. ఏమి శుభ్రం చేయడానికి ఉపయోగ పడుతుందో ఈ స్టోరీలో చూద్దాం. కొన్నిసార్లు అనుకోకుండా కాఫీ కప్పు చేయి జారి.. నేలపై పడితే ఈజీగానే శుభ్రం చేసుకోవచ్చు. కానీ, అవి గోడ మీద పడితేనే.. ఆ మరకలను తొలగించడం చాలా కష్టం. ఈ మరకలను తొలగించడానికి టూత్‌పేస్ట్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. గోడపై టూత్‌పేస్ట్ మరకలను తొలగించడానికి.. టూత్‌పేస్ట్‌ను మరకలపై అప్లై చేసి రుద్దండి. అలా కొన్ని నిమిషాలు వదిలేసి.. ఆ తర్వాత తడి క్లాత్‌తో తుడవండి. ఇలా చేస్తే మరకలు మాయం అవుతాయి. వెండి సామన్లు క్లీన్ చేయడానికి చాలా కష్టపడుతుంటారు. టూత్‌పేస్ట్‌తో వెండి సామాన్లను తళతళ మెరిపించవచ్చు. టూత్‌పేస్ట్‌ను వెండి సామాన్లకు అప్లై చేసి.. ఆ తర్వాత తడి చేసుకుంటూ బ్రష్‌తో రుద్దండి. ఆ తర్వాత నీళ్లతో శుభ్రం చేయండి. ఇలా చేస్తే.. వెండి సామాన్లు నలుపు పోయి.. మంచిగా మెరుస్తాయి. తెల్ల షూస్ త్వరగా మాసిపోతాయ్. వీటిని పూర్వస్థితికి తీసుకురావడం కాస్త కష్టమనే చెప్పాలి. మీ వైట్ షూస్ తిరిగి మెరవాలంటే.. టూత్ పేస్ట్ సహాయపడుతుంది. చెంచా చొప్పున వైట్ టూత్‌పేస్ట్, బేకింగ్ సోడా తీసుకొని, కొద్దిగా నీటిని కలిపి మరకలు ఉన్న చోట రాయండి. నీటితో తడి చేసుకుంటూ బ్రష్‌తో రుద్ది, ఆపై తడి వస్త్రంతో తుడిస్తే కొత్తవాటిలా మెరుస్తాయి. ఫోన్ ట్రాన్స్‌పరెంట్ కవర్లు.. కొన్ని రోజుల తర్వాత పసుపు రంగులోకి మారతాయి. వాటిని తిరిగి మెరిపించడానికి.. టూత్‌పేస్ట్ సహాయపడతాయి. మీ ఫోన్ కవర్ మీద.. దాని మీద కొన్ని నీళ్లను చిలకరించి, తెల్లని పేస్టుతో రుద్ది కాసేపు అలా వదిలేయండి. తర్వాత నీటితో శుభ్రం చేస్తే కొత్తదానిలా కనిపిస్తుంది.

# ఈ 3 పనులు చేసేవారికి త్వరగా ముసలితనం వస్తుందట..







**ఎన్ని ఏళ్ళొచ్చినా యంగ్‌గా కనిపించాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. కానీ, తెలిసీతెలియక చేసే కొన్ని తప్పుల వల్ల త్వరగా ముసలివారైపోతారట.. అవేంటో తెలుసుకోండి. ఈ 3 పనులు చేసేవారికి త్వరగా ముసలితనం వస్తుందట..వయసు పెరుగుతుందంటే ఎవరికైనా అందంగా కనిపించే విషయంలో కాస్తా భయమే ఉంటుంది. అందుకే ఎప్పుడు కూడా చిన్నవారిగానే కనిపించేందుకు యంగ్ లుక్‌ని ఇచ్చే క్రీమ్స్, ప్రోడక్ట్స్ వాడడం, మంచి డైట్, ఎక్సర్‌సైజ్ చేయడం వంటి ఫాలో అవుతారు. తమని తాము చిన్నవారిలా చూసుకునేందుకు ఆరాటపడతారు. కొన్ని తప్పులు చేయకుండా ఉండాలి. అవేంటో తెలుసుకోండి.**



ఎక్కువగా పని.. సామర్థ్యానికి మించిన పని చేయడం వల్ల త్వరగా వృద్ధాప్య ఛాయలు కనిపించేలా చేస్తాయని చెబుతున్నారు నిపుణులు. ఏ పని అయినా పట్టుదలతో పాటు క్రియేటివిటీగా చేస్తే త్వరగా పనులు పూర్తవ్వడమే కాకుండా శ్రమ తగ్గుతుంది. కాబట్టి, స్మార్ట్‌గా ఆలోచించి అలా పనిచేయడం చాలా ముఖ్యం.

అతిగా తినడం.. మనం ఆరోగ్యంగా ఉండడానికి ఆహారం ఎంత ముఖ్యమో, అందంగా కనిపించడంలోనూ డైట్ అంతే కీ రోల్ పోషిస్తుంది. ఆహారం ఎంత తినాలో తెలిసి ఉండడం చాలా ముఖ్యం.



ఫుడ్ ఎక్కువగా తిన్నా, తక్కువగా తిన్నా అంత మంచిది కాదు. ముఖ్యంగా ఎక్కువగా తిన్నామంటే బరువు పెరిగి త్వరగా ముసలి వారిలా కనిపిస్తారని చెబుతున్నారు నిపుణులు.

నిద్ర.. ఇది కూడా త్వరగా ముసలివారిలా కనిపించేలా చేస్తుంది. ఎక్కువగా నిద్ర పోయినా, అసలే నిద్రలేకపోవ డం వల్ల అకాల వృద్ధాప్యం వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే నిద్రసరిగ్గా ఉండేలా చూసుకోండి.

**చివరిగా..** వృద్ధాప్యం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో వస్తుంది. దానికి కంగారు పడాల్సిన అవసరం లేదు. కానీ, మనసులో ముసలితనం వచ్చినట్టుగా ఫీల్ అయితే వయసులో కూడా ముసలివారిలానే ఫీల్ అవుతారు. కాబట్టి, థింక్ యంగ్.. స్టే యంగ్..

# గ్యాస్, ఎసిడిటీ సమస్యలు రావు..!







ఈ రోజుల్లో పని ఒత్తిడిని తట్టుకోవాలంటే.. ఏడాదికి ఒకసారైనా టూర్లకు వెళ్లాల్సి ందే. తెలియని ప్రదేశాలకు వెళ్తే.. మనలో తెలియని ఉత్సాహం నిండుతుంది. ఈ రోజుల్లో చాలామంది గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతు న్నారు. ఇలాంటి వారు టూర్స్‌కు వెళ్తినప్పుడు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. జీర్ణ సమస్యల వల్ల.. టూర్ కూడా సరిగ్గా ఎంజాయ్ చేయలేరు. విహారయాత్రకు వెళ్లేవారు.. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యలు ఉండవని నిపుణులు అంటున్నారు.

బ్రేక్‌ఫాస్ట్ తక్కువగా తినండి..కొంతమంది బ్రేక్‌ఫాస్ట్ హెవీ గా తింటూ ఉంటారు. టూర్లకు వెళ్లినప్పుడు హెవీగా తింటే.. రోజంతా హెవీగా, ఇబ్బందిగా అనిపిస్తుంది. దీంతో, ఏ పనీ సరిగ్గా చేయలేరు. బ్రేక్‌ఫాస్ట్ తక్కువగా తిన్నా.. త్వరగా నీరసం వచ్చేస్తుంది. మీరు టూర్‌లో ఉన్నప్పుడు మీ బ్రేక్‌ఫాస్ట్‌లో నట్స్, డ్రై ఫ్రూట్స్ వంటి బలవర్ధకమైన ఆహారం చేర్చుకోండి. ఇలా చేస్తే.. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. **ఫ్రెష్ ఫుడ్ తినొచ్చు..** కొంతమంది టూర్లకు వెళ్లినప్పుడు.. లోకల్ ఫుడ్ తినడానికి జంకుతారు. అవి పడకపోతే.. హెల్త్ పాడవుతుందని అనుకుంటూ ఉంటారు. అయితే తాజాగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదంటున్నారు నిపుణులు. ఒకేసారిగా కాకుండా.. మితంగా ఎక్కువసార్లు తింటే మంచిది. **ఇంటి నుంచి తీసుకెళ్లండి..** కొంతమందికి బయట ఫుడ్ పడదు. కాబట్టి, ఇంటి నుంచే కొన్ని రకాల పదార్థాలను తీసుకెళ్లడం మంచిదంటున్నారు నిపుణులు. ఒకవేళ బయట ఫుడ్ తిన్నా.. ఒకేసారి ఎక్కువగా కాకుండా తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు తింటే ఎలాంటి సమస్యా ఉండదు. కొంతమంది అజీర్తి సమస్యలతో టూర్ ఎంజాయ్ చేయలేరు. ఇలాంటి వారు వారి డైట్‌లో పెరుగు తప్పకుండా తీసుకోవాలి. అలాగే శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం కోసం క్రమం తప్పకుండా నీళ్లు తాగుతుండాలి.

# కాలి గోర్ల చివర్లలో నొప్పి, వాపుగా ఉందా..







చాలా మందికి కాలి బొటనవేళ్లల్లో నొప్పిగా ఉంటుంది. చివర్లకి వాపు వచ్చి నొప్పిగా అనిపిస్తుంది. దీనికి గోళ్ళ ఫంగస్ కారణం. మరి దీనికి ఎలాంటి టిప్స్ పాటించాలో ఇప్పుడు చూద్దాం. నెయిల్ ఫంగస్. గోర్లలో ఫంగస్ కారణంగా చాలా సార్లు సమస్య వస్తుంది. దీంతో వేళ్ళలో నొప్పి ప్రారంభమవుతుంది. అది అలానే కొనసాగితే గోర్ల ఆకృతి, రంగు కూడా మారుతుంది. దీనికి చక్కని ఇంటి చిట్కాలు ఉన్నాయి. వీటిని ఫాలో అయితే సమస్య చాలా త్వరగా తగ్గిపోతుంది. కారణాలు.. గోర్ల నొప్పి, పుండ్లు కావడానికి కొన్నిసార్లు సరిగా క్లీన్ చేయకపోవడం, ఇన్ గ్రోన్ టో నెయిల్స్ కారణంగా సమస్య వస్తుంది. చాలా మంది ఈ సమస్యతో బాధపడుతుంటారు. దీని వల్ల నొప్పి ఇబ్బందిగా ఉంటుంది. ఈ సమస్యని ఇంట్లోనే తగ్గించుకోవచ్చు. అవేంటో తెలుసుకోండి.

యాపిల్ సైడర్ వెనిగర్.. ఇందులో ఎక్కువగా యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. కాస్తా నీటిలో యాపిల్ సైడర్ వెనిగర్ వేసి అందులో పాదాలని ఉంచండి. ఎసిటిక్ యాసిడ్ అనే సమ్మేళనం ఏండే ఈ వెనిగర్ మీ యాసిడ్ ఇన్ఫెక్షన్ వ్యాప్తిని తగ్గించడంలో హెల్ప్ అవుతుంది. దీని వాసనని తట్టుకోలేని వారు ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కలపొచ్చు.

బ్లాక్ టీ.. గోళ్ళ ఫంగస్ సమస్యని దూరం చేసేందుకు బ్లాక్ టీ కూడా టానిక్‌లా పని చేస్తుంది. ఇది గోళ్ళ ఫంగస్, ఇన్ఫెక్షన్ పెరుగుదలని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. దీని కోసం మీరు డీకాషన్ తయారు చేసి అది గోరువెచ్చగా అయ్యాక కాళ్ళని అందులో నానబెట్టండి.





వెల్లుల్లి.. వెల్లుల్లి శక్తివంతమైన యాంటీ మైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇందులో అలిసిన్ అనే యాంటీ ఫంగల్ ఏజెంట్ ఉంది. దీనిని నేరుగా దంచి పెట్టడం లేదా రసం రాయండి. అరగంట అలానే ఉంచి తర్వాత క్లీన్ చేయండి.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా ఫంగస్‌కి కారణమయ్యే తేమని గ్రహించగలదు. బేకింగ్ సోడాను కొద్దిగా నీటితో కలిపి పేస్టులా చేయండి. దీనిని ఇన్‌గ్రోన్ గోర్ల చుట్టూ రాయండి. 15 నుండి 20 నిమిషాల పాటు ఉంచి తర్వాత గోరువెచ్చని నీటితతో క్లీన్ చేయండి.

నిమ్మరసం.. అనేక రకాల ఆరోగ్య సమస్యలకి పరిష్కారమని చెప్పొచ్చు. ఇన్ఫెక్షన్లని దూరం చేయడానికి నిమ్మరసం బాగా పనిచేస్తుంది. నిమ్మరసాన్ని రాయడం వల్ల సమస్య చాలా వరకూ తగ్గుతుంది.

# యాంటీ ఆక్సిడెంట్ రిచ్ డైట్..









రోజంతా అలసటగా అనిపిస్తుందా..? ఎలాంటి కారణంగా లేకుండాకండరాలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారా..? మీ చర్మం నిర్జీవంగా మారిందా..? నీరసంగా, నిస్సత్తువగా ఉంటుందా..? మీ సమాధానం అవునూ అయితే.. మీ ఆహారంలో యాంటీఆక్సిడెంట్లను ఎక్కువగా తీసుకోవాలి. యాంటీఆక్సిడెంట్లు.. మీ శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి రక్షించడానికి సహాయపడతాయి. మనం రోజూ తీసుకునే ఆహారం ద్వారా ఉత్పత్తి అయ్యే టాక్సిన్స్, ఆక్సిడెంట్లను బయటకు పంపడంలో యాంటీఆక్సిడెంట్లు కీలక పాత్ర పోషిస్తాయి. మన శరీరంలో వ్యర్థాలు ఎక్కువగా పేరుకుంటే.. ఇమ్యూనిటీ వీక్ అవుతుంది, ఆరోగ్యం క్షీణిస్తుంది. అందుకే, మన డైట్‌లో యాంటీఆక్సిడెంట్ రిచ్ ఆహారం తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. యాంటీఆక్సిడెంట్ వల్ల టాక్సిన్స్‌ను తొలగిస్తుంది.. హార్వర్డ్ మెడికల్ స్కూల్ ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం శరీరంలో పేరుకున్న టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు తమ స్వంత ఎలక్ట్రాన్‌లను దానం చేసి.. ఫ్రీ రాడికల్స్‌ను న్యూట్రల్ చేస్తుంది. ఈ ప్రక్రియ మీ శరీర కణాలలోని.. ఇతర అణువులకు హాని కలిగించే.. ఆక్సిడెంట్ల గొలుసు ప్రతిచర్యను విచ్ఛిన్నం చేస్తుంది. **శక్తిని మెరుగుపరుస్తుంది..** ఇది శరీరాన్ని డిటాక్స్ చేసి.. శరీర సామర్థ్యాన్ని పెంచుతుంది. ఇది మీ శరీరానికి శక్తిని అందిస్తుంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ బయోకెమిస్ట్రీ న్యూట్రిషన్‌లో ప్రచురించిన పరిశోధన ప్రకారం, యాంటీఆక్సిడెంట్-రిచ్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల "ఏరోబిక్ గ్లూకోజ్ మెటబాలిజం" ద్వారా శక్తి ఉత్పత్తిని పెంచవచ్చు. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.. యాంటీఆక్సిడెంట్లు.. శరీర కణాలను నాశం చేసే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది, ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తుంది. ఇది ధమనుల ద్వారా రక్తం, ఆక్సిజన్ ప్రవాహాన్ని మెరుగుపరుస్తుందని, గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుందని.. అధ్యయనాలు చెబుతున్నాయి. చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.. యాంటీఆక్సిడెంట్లు.. చర్మాన్ని సూర్యరశ్మి నుంచి రక్షిస్తాయి. మీ కణాలలో రక్త ప్రసరణను పెంచుతాయి, చర్మ తేమను నిర్వహిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు.. వృద్ధాప్య ఛాయలు తర్వగా రాకుండా అడ్డుకుంటాయి. **కంటి చూపును రక్షిస్తాయి..** పీర్ - రివ్యూడ్ జర్నల్ ప్రకారం ఆకుపచ్చ కూరగాయలలో ఉండే.. లుటిన్, జియాక్సింతిన్ వంటి పోషకాలు యాంటీఆక్సిడెంట్‌లుగా పనిచేస్తాయి. ఇవి కంటి సంబంధిత సమస్యల ముప్పును తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. విటమిన్ సి, ఇ కూడా యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి కంటి సమస్యలను నివారిస్తాయి. **ఈ ఫుడ్స్‌లో ఉంటాయి..** యాంటీ ఆక్సిడెంట్లు ఆహారం ద్వారానే వస్తాయి. ఆకు కూరలు, కాయగూరలు, పండ్లలోనే ఇవి లభిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు.. ఎక్కువగా క్యారెట్, క్యాబేజీ, టమాట, ఉల్లి, దుంపలు, బీన్స్, చిక్కుళ్లు, యాపిల్, దానిమ్మ, ద్రాక్ష, బొప్పాయి, గ్రీన్ టీ, ఆలీవ్ ఆయిల్, తెనే లాంటి వంటి ఆహార పదార్థాల్లో ఎక్కువగా కనిపిస్తాయ్.

# బొప్పాయి జ్యూస్ తాగితే ఈ లాభాలన్నీ పక్కా..





బొప్పాయి పండు ఆరోగ్యానికి హెల్ప్ చేస్తుంది. దీనిని తాగడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి. రోజూ బొప్పాయి జ్యూస్ తాగితే ఈ లాభాలన్నీ పొందడం పక్కా.. పిల్లల నుంచి పెద్దల వరకూ ఇష్టపడే పండ్లలో బొప్పాయి పండు ఒకటి. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ బొప్పాయి రసాన్ని 30 నుండి 50మిల్లీ లీటర్ల వరకూ రోజూ తీసుకుంటే కొన్ని లాభాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు నిపుణులు.

హెల్త్ బెనిఫిట్స్.. బొప్పాయి పండులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. దీంతో బరువు తగ్గుతుంది. దీంతో పాటు జీవక్రియని మెరుగ్గా చేస్తుంది. ఇది ముఖ్యంగా పిల్లల్లో కడుపులోని పురుగులని చంపుతుంది. దీంతో పాటు చాలా లాభాలు ఉన్నాయి.

పీరియడ్ పెయిన్స్.. బొప్పాయిలో గర్భాశయంలోని వ్యర్థాలు, ట్యాక్సిన్స్‌ని బయటకు పంపే శక్తి ఉంది. ఇది రుతుస్రావం సమయంలో వ్యర్థాలను బయటకు పంపుతుంది. కడుపు నొప్పిని తగ్గిస్తుంది. గర్భం దాల్చాలనుకునే మహిళలు దీనికి దూరంగా ఉంటే చాలా మంచిది. దీనిని రోజుకి 30 మిల్లీగ్రాముల వరకూ తీసుకోవచ్చు. ఇందులో హార్మోన్ల అసమతుల్యతని కూడా హెల్ప్ చేస్తుంది.

బొప్పాయిలో విటమిన్ ఎతో పాటు యాంటీ ఆక్సిడెంట్స్, ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. కాబట్టి, జ్యూస్‌ని తక్కువగా మోతాదులో ఉంటాయి. ముఖ్యంగా పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్, మహిళల్లో రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.





శరీర బరువు తగ్గడం.. పండ్లు బరువు తగ్గించేందుకు బొప్పాయి పండు హెల్ప్ చేస్తుంది. ఇందులోని ఫైబర్ ఎక్కువగా ఉండడం చాలా మంచిది. దీని వల్ల జీర్ణ సమస్యలు, మలబద్ధకం దూరమవుతుంది. ఇందులో విటమిన్ ఎ సహా పోషకాలు ఉంటాయి. దీంతో జీర్ణక్రియ పెరిగి చెడు కొలెస్ట్రాల్ కొవ్వుని తగ్గిస్తుంది. రోజూ ఉదయాన్నే బొప్పాయి తీసుకుంటే బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. చర్మ కాంతి చర్మాన్ని అందంగా మార్చడంలోనూ ఈ పండ్లు చాలా కీ రోల్ పోషిస్తాయి. ఇందులో విటమిన్ ఎ, పొటాషియలు ఉన్నాయి. ఇవి చర్మ సమస్యల్ని దూరం చేసి చర్మాన్ని హైడ్రేట్ చేస్తాయి. ఇది చర్మంలో మృతకణా లను దూరం చేసి ముఖానికి రక్త ప్రసరణ పెంచి డార్క్ కాంప్లెక్షన్ ని తగ్గించి మంచి రంగు వస్తుంది. ఇమ్యూనిటీ.. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఇమ్యూనిటీని పెంచుతాయి. దీంతో చాలా వరకూ సీజనల్ సమస్యలు, జ్వరం, జలుబు వంటి సమస్యల్ని దూరం చేస్తుంది.

# అమెరికాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం హ్యూస్టన్ నగర పరిసర ప్రాంతాలైన కేటీ, ఫుల్షియర్‌లో మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఎంగిలిపూల బతుకమ్మను భక్తిశ్రద్ధలతో ఆడుతూ తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. గౌరమ్మను పూజిస్తూ, బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లతో లయబద్ధంగా బతుకమ్మ చుట్టూ ఆడిపాడారు. పండుగ వాతావరణంతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. బతుకమ్మలో తొలి రోజుగా జరుపుకునే ఎంగిలి పూల బతుకమ్మకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. తెలంగాణలో తరతరాలుగా కొనసాగుతున్న ఈ పూల పండుగను విదేశాల్లోనూ అదే సంప్ర దాయబద్ధంగా నిర్వహించడం విశేషం. వేల మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ తమ మాతృభూమి సంస్కృతిని మరువకుండా, పండుగలను ఘనం గా జరుపుకోవడం ద్వారా మహిళలు తమ సంప్రదాయాల పట్ల ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. ఈ వేడుకలు మహిళల మధ్య స్నేహసంబంధాలను మరింత



బలోపేతం చేయడంతో పాటు, భావితరాలకు తెలంగాణ సంస్కృతి, ఆచార వ్యవహారాలను పరిచయం చేసే వేదికగా నిలిచాయి. చిన్నారులు సైతం బతు కమ్మ పాటలు, ఆటలతో ఉత్సాహంగా పాల్గొనడం పండుగకు మరింత శోభను చేకూర్చింది. తెలంగాణ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో ప్రవాస తెలంగాణ మహిళల పాత్ర ప్రశంసనీయం. కేటీ, ఫుల్షియర్ ప్రాంతాల్లో నిర్వహించిన ఈ ఇంగిలిపూల బతుకమ్మ వేడుకలు ప్రవాస భారతీయుల హృదయాల్లో మాతృభూమిపై ఉన్న ప్రేమాభిమానాలకు అద్దం పట్టాయి.

# ఇండిగో విమానంలో మంటలు... ఎమర్జెన్సీ ల్యాండింగ్

హైదరాబాద్: ఢిల్లీ-చెన్నై ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. విమానంలో ఓ ప్రయాణికుడు పవర్ బ్యాంక్ నుంచి మంటలు వచ్చాయి. మంటలు గమనించిన విమాన సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. హుటాహుటీన మంటలను ఆర్పేసారు. అనంతరం ఎమర్జెన్సీగా విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ చేశారు. కాగా ప్రమాద సమయంలో విమానంలో 85 మంది ప్రయాణికులు ఉన్నారు. పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ ఘటనపై ఎయిపోర్టు అథారిటీ దర్యాప్తు చేపట్టనున్నట్లు ప్రకటించింది.



# రియాద్ విమానాశ్రయంపై దాడులు..



సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో అంతర్జాతీయ విమానాశ్రయంపై శనివారం జరిగిన దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. పౌర మౌలిక సదుపాయాలపై ఇటువంటి పునరావృత దాడులు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసింది. 'గత కొన్ని రోజులుగా రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై జరుగుతున్న దాడులు, ముఖ్యంగా అక్టోబర్ 10న జరిగిన దారుణమైన దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. అవి తక్షణమే ఆగిపోవాలి. ఈ దాడుల వల్ల ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగింది. ఎందరో ప్రజలు గాయాలపాలయ్యారు. సౌదీలో వీలైనంత త్వరగా శాంతి, సాధారణ పరిస్థితులు నెలకొంటాయని ఆశిస్తున్నాం' అని భారత్ పేర్కొంది. సౌదీలోని విమానాశ్రయంపై జరిగిన దాడిలో మృతుల సంఖ్య 12కు చేరగా..300లకు పైగా ప్రజలు గాయాలపాలయ్యారని అధికారులు వెల్లడించారు. మృతులలో నలుగురు సౌదీ పౌరులతో పాటు ఇద్దరు బంగ్లాదేశీయులు, పాలస్తీనా, అమెరికా, ఈజిప్ట్, జోర్డాన్, సిరియా, సూడాన్ దేశస్థులు ఉన్నట్లు తెలిపారు. హూతీలే ఈ దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ దాడిలో ఎయిర్ పోర్టులోని పలు విమానాలు కూడా ధ్వంసమయ్యాయన్నారు. రియాద్‌లో అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం కూడా సర్వీసుల రద్దు కొనసాగుతోందన్నారు. సౌదీ రాజధానిపై తాజా దాడికి సంబంధించి హూతీల నుంచి ఎలాంటి ప్రకటనా రాలేదు. కాగా... హూతీలపై దాడుల్లో తాము కూడా పాల్గొనే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. అయితే ఇంకా దానిపై నిర్ణయం తీసుకోలేదన్నారు.

# 'అంబానీ ఇంటర్నెట్ దళారీ సైన్యం అర్థంలేని వాదన'

స్టార్‌లింక్ అధినేత ఎలాన్ మస్క్ భారత వ్యాపారవేత్త అంబానీని లక్ష్యంగా చేసుకోవడం ఆపలేదు. తాజాగా తనకు జవాబు ఇచ్చే వారిని 'అంబానీ దళారీ ఇంటర్నెట్ సైన్యం'గా అభివర్ణిస్తూ పోస్టు చేశారు. స్టార్‌లింక్ రాకతో భారత ప్రజలకు ఇంటర్నెట్‌లో మరిన్ని ఆప్షన్లు పెరుగుతాయన్నారు. ఖరీదు ఎక్కువగా ఉంటే.. ఎవరూ కొనుగోలు చేయరన్నారు. "అంబానీ దళారీ సైన్యం వాదనకు ఏమాత్రం అర్థం లేదు. ఓ వైపు అంబానీ ఏకఛత్రాధిపత్యం కింద ఆఫర్ చేసే ధరలతో స్టార్‌లింక్ ఏమాత్రం పోటీపడలేదని అంటున్నారు. మరోవైపు స్టార్‌లింక్ బలమైన పోటీదారు అంటున్నారు. ఇది పూర్తిగా అర్థరహితం. హాస్యాస్పదం.. వారి వాదనకు పూర్తి విరుద్ధం. స్టార్‌లింక్ రాకతో భారతీయ పౌరులకు మరిన్ని ఛాయిస్‌లు లభించి లబ్ధి పొందుతారు. సాధారణంగా భారత్‌లో స్టార్‌లింక్ ధరలు అధికంగా ఉంటే.. ఎవరూ కొనుగోలు చేయరు. కాబట్టి.. స్టార్‌లింక్ ధరలను మేం అందుబాటులో ఉంచాల్సిందే" అని ఎక్స్ పోస్టులో వెల్లడించారు. మస్క్ తన పోస్టులో ధరల గురించే ప్రస్తావిం చారు, కానీ.. భద్రతా అంశాల ఊసే ఎత్తలేదు. ఇప్పటికే భారత వ్యాపారవేత్త అంబానీని లక్ష్యంగా చేసుకొని ఎక్స్‌లో మస్క్ పలు పోస్టులు చేసిన సంగతి తెలిసిందే. గతంలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, అల్‌జజీరా సంస్థల వార్త కథనాలను షేర్ చేశారు. ముకేశ్ అంబానీని నిజమైన భారత ప్రధాని అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. వాస్తవానికి భారత్ శాటిలైట్ ఆధారిత ఉపగ్రహ సేవలకు స్టార్ లింక్, జియో శాట్‌లైట్ కమ్యూనికేషన్, భారతీ ఎయిర్‌టెల్ కమ్యూనికేషన్స్‌కు చెందిన వన్‌వెబ్ దరఖాస్తు చేసుకొన్నాయి. వీటిల్లో ఏ సంస్థకు పూర్తి స్థాయి అనుమతులు రాలేదు.

## కాంగ్రెస్ వైఖరిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం



కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో ఒక రకంగా, కేంద్రంలో మరొక రకంగా ద్వంద్వ విధానాలు పాటిస్తుందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఢిల్లీలో భావప్రకటన స్వేచ్ఛను అనుభవిస్తున్న కాంగ్రెస్ నాయకులు, తెలంగాణలో మాత్రం బీజేపీ నిరసనలపై నిర్బంధాలు విధించడం ఏ రకమైన ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో ప్రజా సమస్యలపై గొంతెత్తుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సహా పలువురు ముఖ్య నాయకులను పదేపదే గృహనిర్బంధాలు చేస్తూ, అరెస్టులతో విపక్షాల గొంతు నొక్కుతున్నారని ఆరోపించారు. ఢిల్లీలో రోడ్లపై నిరసనలు తెలిపినా, సీఈసీ తొలగింపునకు డిమాండ్ చేస్తూ లోక్ భవన్ ముందు బైఠాయించినా లేని శాంతి భద్రతల సమస్య.. తెలంగాణలో బీజేపీ నిరసనలు చేపడితేనే గుర్తుకొస్తుందా? అని నిలదీశారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు, విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తుంటే ప్రభుత్వం పారిపోతోందన్నారు. మే నెలలో కానిస్టేబుల్ నియామకాల ధర్నా, సింగరేణి యాత్ర, చలో గాంధీ భవన్, ఫీజుల బకాయిల పోరాటం, భూభారతి మహాధర్నా, చలో అసెంబ్లీ వంటి అనేక కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అడ్డుకుందని పేర్కొన్నారు. 1975 ఎమర్జెన్సీలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. భారత ప్రజాస్వామ్యాన్ని 'నిర్బంధ ప్రజాస్వామ్యం' అని వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుని ప్రసంగాలు చేయడం కాదని, అధికారంలో ఉన్న చోట రాజ్యాంగ స్ఫూర్తిని పాటించడమే అసలైన ప్రజాస్వామ్యమని కిషన్ రెడ్డి హితవు పలికారు. ఢిల్లీలో కోరుకుంటున్న ప్రజాస్వామ్య స్వేచ్ఛను తెలంగాణలోనూ విపక్షాలకు అమలు చేసి చూపించాలని డిమాండ్ చేశారు.

# అభిజిత్ దీప్కే నానమ్మ మరణవార్త తెలిపి సహాయం అందిస్తామన్నా వద్దన్నారు

కాక్రోచ్ జనతా పార్టీ (వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే నిర్బంధం, ఆయన కుటుంబంలో జరిగిన విషాదంపై ఢిల్లీ పోలీసు విభాగం పూర్తి వివరాలను వెల్లడించింది. ఈ రోజు సాయంత్రం డీసీపీ నేహా యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. అభిజిత్ దీప్కే నానమ్మ కన్నుమూశారన్న బాధాకరమైన వార్త పోలీసులకు తెలియగానే ఉన్నతాధికారులు స్వయంగా ఆయన వద్దకు వెళ్లి ఆ విషయాన్ని తెలియజేశారని స్పష్టం చేశారు. ఈ కష్ట సమయంలో విమాన ప్రయాణ ఏర్పాట్లు, అత్యవసర ఫోన్ కాల్స్, మరేదైనా సహాయం కావాలా అని పోలీసులు మానవతా దృక్పథంతో పలుమార్లు అడిగారని తెలిపారు. తల్లిదండ్రులతో మాట్లాడతారా అని పదేపదే ఆరా తీసినప్పటికీ, ఆ సహాయాన్ని ఆయన సున్నితంగా తిరస్కరించారని డీసీపీ పేర్కొన్నారు. నిబంధనల ప్రకారమే ఆయనను అదుపులోకి తీసుకున్నామని, మానవీయ



కోణంలో పోలీసులు అన్ని విధాలా స్పందించారని ఆమె వెల్లడించారు. ఈ మేరకు పోలీసులు దిప్కేతో మాట్లాడిన వీడియోను సైతం ఆమె ప్రదర్శించారు. ఇదిలా ఉంటే అక్టోబర్ 10న జన్ పథ్ వద్ద సీజేపీ తలపెట్టిన నిరసనకు అనుమతి నిరాకరించడం, నేతలను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం వెనుక ఉన్న బలమైన భద్రతా కారణాలను ఆమె వివరించారు. గతంలో నిరసనలకు అనుమతి ఇచ్చినప్పుడు నిర్వాహకులు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, పెద్ద ఎత్తున సమీకరించిన ఆందోళనకారులు తీవ్రస్థాయిలో రాళ్లదాడి, దహనకాండలు, హింసకు పాల్పడి ప్రజా ఆస్తులకు భారీ నష్టం కలిగించారని గుర్తుచేశారు. ఈ పాత ఉల్లంఘనల చరిత్ర, ప్రస్తుతం అమల్లో ఉన్న భద్రతా నిబంధనలు పాటించకపోవడం వల్లనే తాజా నిరసనకు అనుమతి నిరాకరించామన్నారు. నగర భద్రతను కాపాడటానికి, పౌరుల ప్రాణ, ఆస్తి రక్షణార్థం ఢిల్లీలోని పలు కీలక ప్రాంతాల్లో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 133 అమలు చేస్తూ అన్ని సమావేశాలు, ఆందోళనలపై నిషేధం విధించినట్లు ఆమె స్పష్టం చేశారు.

## జర్నలిస్టుల సమస్యల కోసం ప్రెస్ క్లబ్ కార్యాచరణ ప్రణాళిక

హైదరాబాద్: జర్నలిస్టులకు మౌలిక వసతులు కల్పించడం, వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సోమాజిగూడలో ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు ఎస్.విజయకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రెస్ క్లబ్ సీనియర్ జర్నలిస్టులు, సభ్యులు హాజరయ్యారు. ఏడాది కాలంలో మరణించిన ప్రెస్ క్లబ్ సభ్యులకు సర్వసభ్య సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అర్హులైన జర్నలిస్టులం దరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని దీనికోసం అన్ని జర్నలిస్టు సంఘా లను, యూని యన్లను కలుపుకొని కార్యాచరణ ప్రణాళిక అమలు చేసేం దుకు కార్యవర్గం తీర్మానం ఆమోదించింది. అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని, వయోధిక పాత్రికేయులకు పెన్షన్లను ఇవ్వాలని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వంపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ప్రెస్ క్లబ్ ఏజీఎం తీర్మానించింది. ప్రెస్ క్లబ్ సర్వస భ్య సమావేశంలో ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు ఏ.రాజేష్, అరుణ అత్తలూరి, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్ , వర్ధిల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు ముత్యాల సత్తిబాబు, ఎం. రమాదేవి, రచన ముదుంబై, వనం.నాగరాజు, ఎన్. శ్రీనివాస్ రెడ్డి, అమిత్ బట్టు, అశోక్ దయ్యాల, రాజేశ్వరి కల్యాణం, శంకర్ శిగ సర్వసభ సమావేశంలో పాల్గొన్నారు.

## వ్యక్తిగత విషాదాలు ఉద్యమాన్ని అడ్డుకోలేవు

సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు (మ్యూల్ అకౌంట్లు) సరఫరా చేస్తూ భారీ మోసాలకు సహకరిస్తున్న ఇద్దరు వ్యక్తులను హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు అందించిన సుమారు 70 మ్యూల్ అకౌంట్ల ద్వారా దేశవ్యాప్తంగా 450 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయని, వీటిలో రూ.60 నుంచి 70 కోట్ల వరకు లావాదేవీలు జరిగాయని పోలీసులు ఆదివారం వెల్లడించారు. రామాంతపూర్‌కు చెందిన గుమ్మ రమేశ్ (39), ముదలె అనిల్ (19) అనే ఇద్దరిని నిందితులుగా గుర్తించారు. ఫేస్‌బుక్ ద్వారా పాత రూపాయి నోటుకు రూ.45 లక్షలు ఇస్తామని నమ్మించి, ఓ బాధితుడి నుంచి రూ.7,93,351 వసూలు చేసిన మోసంపై అందిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో భాగంగా దర్యాప్తు చేయగా ఈ భారీ నెట్‌వర్క్ గుట్టు రట్టయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు ఐటీ చట్టంలోని సెక్షన్లు 66జ, 66ఴ లతో పాటు బీఎన్ఎస్ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించినట్లు సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ డీసీపీ ఎస్. చైతన్య కుమార్ తెలిపారు. తమ సంపాదన సరిపోకపోవడంతో, సులభంగా డబ్బు సంపాదించేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు నిందితులు చెప్పారన్నారు. ప్రధాన నిందితుడు రమేష్ గతంలో కర్ణాటకలోని బీదర్‌లో నివసించి, ఆర్థిక ఇబ్బందులతో హైదరాబాద్‌కు వచ్చి క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో సైబర్ నేరగాళ్లతో పరిచ యాలు పెంచుకున్నాడు.

# రైతు పట్ల అనుచిత వ్యాఖ్యలు.. గజ్వేల్ తహసీల్దార్ పై సస్పెన్షన్ వేటు

**"పురుగుల మందు తాగలేదా?" అంటూ అధికారి చేసిన వ్యాఖ్యల వీడియో వైరల్.. ప్రజ్ఞగ్రహం వెల్లువెత్తడంతో విచారణకు ఆదేశించిన కలెక్టర్... ప్రాథమిక విచారణ నివేదిక ఆధారంగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ**

సిద్దిపేట జిల్లాలో ఓ రైతు పట్ల అమానవీయంగా, అనుచితంగా వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. భూ వివాదం విషయమై తనను కలిసేందుకు వచ్చిన రైతును కించపరిచేలా మాట్లాడాడంటూ గజ్వేల్ తహసీల్దార్ చిట్టంపల్లి స్వామిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

వివరాల్లోకి వెళితే.. గజ్వేల్ మండలం మక్తమాసన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు యేసు, రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) భూ సేకరణ పరిహారం విషయంలో తన బంధువులతో ఉన్న వివాదంపై మాట్లాడేందుకు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో కలిసి ఆయన తహసీల్దార్ స్వామిని కలిశారు. రైతు తన సమస్యను వివరిస్తుండగా, అధికారి స్పందించిన తీరు తీవ్ర వివాదాస్పదమైంది.

"ఇంకా బతికే ఉన్నావా? పురుగుల మందు తాగలేదా?" అంటూ తహసీల్దార్ రైతును ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగానే అలా అన్నారా అని ప్రశ్నించగా.. "అవును, ఉద్దేశపూర్వకంగానే అన్నాను" అని అధికారి బదులివ్వడం వీడియోలో స్పష్టంగా రికార్డయింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తహసీల్దార్ తీరుపై తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తమైంది. రైతుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) ప్రాథమిక విచారణ జరిపి, తహసీల్దార్ ప్రవర్తన సరికాదని నివేదిక సమర్పించారు.

ఈ నివేదిక ఆధారంగా కలెక్టర్.. తహసీల్దార్ స్వామిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ముందస్తు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

ఇదిలా ఉంటే.. ఈ ఘటన సుమారు 5-6 నెలల క్రితం జరిగిందని, ఆ తర్వాత తన భూ వివాదం పరిష్కారమై పరిహారం డబ్బులు కూడా బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని రైతు యేసు స్వయంగా వెల్లడించిన మరో వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. ఘటన పాతదే అయినప్పటికీ, అధికారి ప్రవర్తన సరైంది కాదన్న విమర్శల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

# 70 మ్యూల్ అకౌంట్లతో సైబర్ మోసాలు..

**సైబర్ నేరగాళ్లకు మ్యూల్ అకౌంట్లు సరఫరా చేస్తున్న ఇద్దరి అరెస్ట్**
**ఈ ఖాతాల ద్వారా రూ.70 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్లు గుర్తింపు**
**దేశవ్యాప్తంగా 450 సైబర్ కేసులతో ఈ అకౌంట్లకు సంబంధం**
**పాత రూపాయి నోటు మోసం కేసు దర్యాప్తులో వెలుగులోకి నెట్‌వర్క్**
**కమిషన్ ఆశ చూపి విద్యార్థులు, డెలివరీ బాయ్స్ నుంచి ఖాతాల సేకరణ**

సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు (మ్యూల్ అకౌంట్లు) సరఫరా చేస్తూ భారీ మోసాలకు సహకరిస్తున్న ఇద్దరు వ్యక్తులను హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు అందించిన సుమారు 70 మ్యూల్ అకౌంట్ల ద్వారా దేశవ్యాప్తంగా 450 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయని, వీటిలో రూ.60 నుంచి 70 కోట్ల వరకు లావాదేవీలు జరిగాయని పోలీసులు ఆదివారం వెల్లడించారు. రామాంతపూర్‌కు చెందిన గుమ్మ రమేశ్ (39), ముదలె అనిల్ (19) అనే ఇద్దరిని నిందితులుగా గుర్తించారు.

ఫేస్‌బుక్ ద్వారా పాత రూపాయి నోటుకు రూ.45 లక్షలు ఇస్తామని నమ్మించి, ఓ బాధితుడి నుంచి రూ.7,93,351 వసూలు చేసిన మోసంపై అందిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో భాగంగా దర్యాప్తు చేయగా ఈ భారీ నెట్‌వర్క్ గుట్టు రట్టయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు ఐటీ చట్టంలోని సెక్షన్లు 66జ, 66ఴ లతో పాటు బీఎన్ఎస్ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించినట్లు సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ డీసీపీ ఎస్. చైతన్య కుమార్ తెలిపారు. తమ సంపాదన సరిపోకపోవడంతో, సులభంగా డబ్బు సంపాదించేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు నిందితులు చెప్పారన్నారు.

ప్రధాన నిందితుడు రమేష్ గతంలో కర్ణాటకలోని బీదర్‌లో నివసించి, ఆర్థిక ఇబ్బందులతో హైదరాబాద్‌కు వచ్చి క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో సైబర్ నేరగాళ్లతో పరిచయాలు పెంచుకున్నాడు. పరారీలో ఉన్న మరో నిందితుడితో కలిసి రామాంతపూర్ పరిసరాల్లోని విద్యార్థులు, డెలివరీ పార్ట్నర్లకు కమిషన్ ఆశ చూపి, వారి పేర్లతో బ్యాంకు ఖాతాలు తెరిపించాడు. ఇలా సేకరించిన దాదాపు 70 అకౌంట్లకు సంబంధించిన పాస్‌బుక్‌లు, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులను హరియాణాలోని సైబర్ నేరగాళ్లకు కొరియర్ ద్వారా పంపేవాడు. రెండో నిందితుడైన అనిల్, రమేశ్ నుంచి కమిషన్ తీసుకుని మూడు బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి, వాటి వివరాలను అతనికి అందజేశాడు. ఈ కేసులో పరారీలో ఉన్న నిందితుడితో పాటు ప్రధాన సైబర్ ముఠా కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 40 శాతం సీట్లు..

**బీసీ రిజర్వేషన్లను తగ్గించి వైసీపీ అన్యాయం చేసిందని విమర్శ.... విజయవాడ శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశం**
**పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ ఒక ఉద్యమంలా కొనసాగుతోందని వెల్లడి... స్థానిక ఎన్నికల విజయంతో ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేస్తామని ధీమా**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు (బీసీలకు) తెలుగుదేశం పార్టీ తరఫున 40 శాతం వరకు సీట్లు కేటాయించనున్నట్లు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఈ ఎన్నికల ఫలితాల ఆధారంగానే పార్టీ నాయకుల పనితీరును అంచనా వేస్తామని స్పష్టం చేశారు. టీడీపీ సీనియర్ నాయకులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో దాదాపు సగం ఉన్న బీసీల సంక్షేమం పట్ల తమ ప్రభుత్వానికి పూర్తి చిత్తశుద్ధి ఉందని అన్నారు.

గత వైసీపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి తీవ్ర అన్యాయం చేసిందని చంద్రబాబు ఆరోపించారు. రిజర్వేషన్లు అందకుండా అడ్డుకోవడానికి, ఎన్నికలను వాయిదా వేయడానికి వైసీపీ కోర్టు మెట్లెక్కిందని విమర్శించారు. వైసీపీ హయాంలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. అభ్యర్థుల ఎంపికలో గెలుపు అవకాశాలు, నిజాయతీ, సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మరోవైపు, విజయవాడలో జరగనున్న వేడుకలను విజయవంతం చేయాలని, విజయవాడ ఉత్సవ్ 2.0ను ఘనంగా నిర్వహించాలని దేవాదాయ, పర్యాటక శాఖలను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. "అడవి తల్లి బాట" తొలి దశలో 1,976 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం పూర్తి కావడం పట్ల జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ ఒక ఉద్యమంలా సాగుతోందని చంద్రబాబు అన్నారు. విజయవాడ జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంత వాసులకు పట్టాలు ఇవ్వాలని నిర్ణయించామని, సంక్రాంతికి నెల్లూరులో మరో 4,000 మందికి పట్టాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉందని, స్థానిక ఎన్నికల్లో గెలిచి ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌ను ఏర్పాటు చేయడమే లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మిత్రపక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య సమన్వయంతో పనిచేసి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలని సూచించారు. "ఆరోగ్యవంతమైన, సంపన్న, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్" నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.


శరన్నవరాత్రి ఉత్సవాలు, అభివృద్ధి పనులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

# అన్ని రంగాల్లో ఏపీ అభివృద్ధి చెందుతోంది



కపిలేశ్వరపురం: ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో అనేక రంగాల్లో పురోగతి కనిపిస్తోందని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా కపిలేశ్వరపు రంలో పర్యటించిన ఆయన.. జీఎస్ఎల్ ఆస్పత్రి, సూర్య ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన హెల్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణపైనా తన అభిప్రా యాలను వెల్లడించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే హానిని గుర్తించి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. చాలా కాలం తర్వాత కోనసీమ ప్రాంతానికి చిరంజీవి రావడంతో అభిమానుల్లో సందడి నెలకొంది.



## స్థానిక ఎన్నికల్లో అన్ని చోట్లా పోటీ చేస్తాం..

ఆంధ్రప్రదేశ్: స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ స్పష్టం చేశారు. ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. గన్నవరం మండలం దావాజీగూడెంలోని ఎస్వీఆర్ కల్యాణ మండపంలో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గన్నవరం నియోజకవర్గంలో గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 30 వేల మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిందని వంశీ గుర్తుచేశారు. అయితే, గత ఎన్నికలకు ముందు జగన్‌పై దుష్ప్రచారం చేశారని, భూములు లాక్కుంటారంటూ తప్పుడు ప్రచారం సాగించారని ఆరోపించారు. ఎన్నికల నోటిఫికేషన్ కారణంగా గన్నవరం తహసీల్దార్ కార్యాలయంలో 4,500 ఇళ్ల పట్టాలు నిలిచిపోయాయని తెలిపారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా ఆ పట్టాలను పంపిణీ చేయలేదని విమర్శించారు. పేద ప్రజల జీవన ప్రమాణాలను మార్చేందుకు ఎన్టీఆర్, వైఎస్సార్, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని వంశీ పేర్కొన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఈ ముగ్గురు ముఖ్యమంత్రులు నిరంతరం పనిచేశారని అన్నారు. అలాగే, గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా జగన్ ప్రజలకు సేవలందించారని తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తనపై అనేక కేసులు నమోదు చేశారని వంశీ ఆరోపించారు. దీంతో కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా కేసులు పెడతామంటూ బెదిరిస్తున్నారని విమర్శించారు. అయితే, ఇలాంటి బెదిరింపులకు భయపడకుండా వైఎస్సార్‌సీపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. గ్రామాల్లో బెల్టు షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతోందని వంశీ ఆరోపించారు. అలాగే, బడులు, గుళ్ల పక్కన కూడా మద్యం దుకాణాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తే ప్రజలకు మరింత మంచి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. జగన్ నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందని పేర్కొంటూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. దీంతో స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

# విజయవాడ ఉత్సవాలను గ్రాండ్ సక్సెస్ చేయాలి

విజయవాడలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు, త్వరలో ప్రారంభం కానున్న జాతీయ స్థాయి సరస్ మేళా, విజయవాడ ఉత్సవ్ 2.0లను అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ భారీ కార్యక్రమాల విజయానికి దేవాదాయ, పర్యాటక శాఖలతో పాటు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.

దసరా ఉత్సవాలు సామాన్యుల పండుగలా జరగాలని, వీఐపీల కోసం కాదని సీఎం స్పష్టం చేశారు. "ఇంద్రకీలాద్రి ఉత్సవాలు సామాన్యుల దసరాగా ఉండాలి, వీఐపీల దసరాగా కాదు. దీనికి అన్ని వర్గాలు సహకరించాలి" అని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో, వారి రాక వల్ల సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సూచించారు. వీఐపీల రాకతో విధించే ట్రాఫిక్ ఆంక్షల గురించి ప్రజలకు ముందుగా తెలియజేయాలని, వారి ఇబ్బందులను తగ్గించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని దిశానిర్దేశం చేశారు. అక్టోబర్ 13 నుంచి 31 వరకు పున్నమి ఘాట్‌లో నిర్వహించనున్న 'జాతీయ సరస్ మేళా-2026' దేశానికే ఆదర్శంగా నిలవాలని సీఎం ఆకాంక్షించారు. ఈ మేళాకు, దుర్గమ్మ దర్శనానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతున్న నేపథ్యంలో ఆమె పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. దేశవ్యాప్తంగా ఉన్న మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన కోసం 576 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని, అందులో 208 స్టాళు ఏపీకి చెందినవని అధికారులు వివరించారు. మన రాష్ట్ర మహిళా పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను 'స్వయం ఏపీ' బ్రాండ్ కింద జాతీయ స్థాయిలో ప్రదర్శించి, విక్రయించేందుకు ఈ మేళా గొప్ప వేదిక కావాలని సీఎం అన్నారు.

పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'విజయవాడ ఉత్సవ్ 2.0'ను కూడా ఘనంగా నిర్వహించాలని చంద్రబాబు చెప్పారు. మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా, ప్రజల భాగస్వామ్యంతో ఈ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. ఈ వరుస కార్యక్రమాల వల్ల భక్తులు, పర్యాటకుల రాకతో ఈ ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని, దానికి అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలని సీఎం పేర్కొన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి 'రెయిన్‌బో' సూపర్ స్పెషాలిటీ సేవలు




ప్రముఖ చిన్నపిల్లలు, పెరినాటల్ వైద్య సేవల సంస్థ 'రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్' ఆంధ్రప్రదేశ్‌లో తన సేవలను మరింత విస్తరించింది. ఇందులో భాగంగా గుంటూరులో ఏర్పాటు చేసిన 50 పడకల నూతన హాస్పిటల్‌ను కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడూ, చిన్నారుల అత్యవసర సంరక్షణలో రెయిన్‌బో హాస్పిటల్స్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లా డుతూ.. ఈ ఆసుపత్రి రాకతో గుంటూరు పరిసర ప్రాంతాల ప్రజలకు సుదూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా స్థానికంగానే అత్యాధునిక వైద్యం అందుబాటు లోకి వచ్చిందన్నారు. ఈ నూతన హాస్పిటల్ ద్వారా చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు, నవజాత శిశువులు, చిన్నారుల ఇంటెన్సివ్ కేర్ పిడియాట్రిక్ సర్జరీలు, అత్యవసర చికిత్సలతో పాటు హై-రిస్క్ ప్రెగ్నెన్సీ, గైనకాలజీ, సంతాన సాఫల్య చికిత్సల వంటి విస్తృత సేవలను అందించనున్నారు. అంతేకాకుండా క్లిష్టమైన సమయాల్లో అత్యవసర వైద్యం అందించేందుకు ప్రత్యేక రవాణా వ్యవస్థ నిపుణులైన వైద్య బృందాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు నగరాల నెట్వర్క్‌తో ఈ ఆసుపత్రి సమన్వయం చేసుకుంటూ చెన్నై రహదారి మార్గంలో ప్రతి 200 కిలోమీటర్లకు ఒక ప్రత్యేక వైద్య కేంద్రం అందుబాటులో ఉండేలా సేవలందిస్తుందని పేర్కొన్నారు. రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ కంచర్ల మాట్లాడుతూ.. తమ విస్తరణ ప్రణాళికలో గుంటూరు హాస్పిటల్ ప్రారంభం ఒక కీలకమైన మైలు రాయి అని, భవిష్యత్తులో అమరావతిని పీడియాట్రిక్ కేర్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే సంస్థ గ్రూప్ సీఈఓ అబ్రరాలి దలాల్ మాట్లాడుతూ.. రీజనల్ మెడికల్ నెట్వర్క్‌ను బలోపేతం చేస్తూ, పరిసర ప్రాంత నివాసితులకు మెరుగైన రిఫరల్, వైద్య సేవలు అందించడానికి ఈ విస్తరణ ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. స్థానికి ప్రాంగణాల నుండి అత్యున్నత వైద్య కేంద్రాలకు వేగవంతమైన అనుసంధానాన్ని కల్పిస్తూ ప్రజల ఆరోగ్య భద్రతకు కట్టుబడి ఉన్నామని నిర్వాహకులు వెల్లడించారు.

> **ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు నగరాల నెట్వర్క్‌తో ఈ ఆసుపత్రి సమన్వయం చేసుకుంటూ చెన్నై రహదారి మార్గంలో ప్రతి 200 కిలోమీటర్లకు ఒక ప్రత్యేక వైద్య కేంద్రం అందుబాటులో ఉండేలా సేవలందిస్తుందని పేర్కొన్నారు.**

# వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం

**రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పవన్ స్పష్టం**
**వైసీపీ మద్దతుదారులు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు కేటాయించామని వెల్లడి**
**రూ.2,052 కోట్లతో 'అడవితల్లి బాట 2.0' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి**
**స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి**
**గత వైసీపీ ప్రభుత్వం ప్రజాధనాన్ని పార్టీ రంగుల కోసం దుర్వినియోగం చేసిందని విమర్శ**



"వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం. మేం అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా చూస్తు న్నాం. ఏ పార్టీ బతకాలనేది కాదు, వ్యవస్థలు బతకాలి, గ్రామాలు బాగుపడాలి, ప్రజల జీవితాలు మెరు గుపడాలి. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు చేపట్టిన తర్వాత, వైసీపీ మద్దతు ఉన్న పంచాయతీలకు కూడా అవసరమైన నిధులు అందేలా చర్యలు తీసుకున్నాను" అని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. ఆదివారం పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని కాకవాడ గ్రామంలో "అడవితల్లి బాట 2.0" కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. తాము బాధ్యతలు స్వీకరించాక వైసీపీ మద్దతు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు విడుదల చేశామని, తమకు ప్రజల శ్రేయస్సే ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా రూ.2,052 కోట్ల అంచనా వ్యయంతో 2,569 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ పథకం ద్వారా 1,341 గిరిజన ఆవాసాలకు 1,976 కిలోమీటర్ల మేర రహదారులు, 45 వంతెనలు నిర్మించనున్నట్లు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రజావసరాలు తీర్చాల్సిన వందల కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వ భవనాలకు పార్టీ రంగులు వేయడానికి, వాటిని తొలగించడానికి దుర్వినియోగం చేసిందని తీవ్రంగా విమర్శించారు. అదే నిధులతో ఎన్నో గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మించి ఉండవచ్చన్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసైనికులు ఎన్నో త్యాగాలు చేశారని గుర్తుచేశారు. చంద్రబాబు అరెస్టు సమయంలోనూ రోడ్లపైకి వచ్చి పోరాడిన జనసైనికులు, వీరమహిళల త్యాగాలను మరువలేమని అన్నారు. వారి త్యాగాలకు గుర్తింపుగా, పొత్తు ధర్మాన్ని గౌరవిస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో జనసేన కార్యకర్తలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కూటమి నాయకులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్నికలు జనసైనికుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా ఉండాలని ఆకాంక్షించారు.

గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం ఎంతో క్లిష్టమైన ప్రక్రియ అని, కొండలను తొలచి, రాక్ కటింగ్ వంటి పనులు చేయాల్సి ఉంటుందని తెలిపారు. తాము నిర్మిస్తున్న రోడ్ల నాణ్యతను స్థానిక ప్రజలే పర్యవేక్షించాలని కోరారు. ఏమైనా లోపాలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కోరిన పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. అధికార అహంకారంతో ప్రజలను భయపెట్టే రోజులు పోయాయని, తప్పును ప్రశ్నించే ధైర్యంతో పాటు బాధ్యతగా వ్యవహరించాలని ప్రజలకు సూచించారు.

# జగన్ అందుకే తప్పుడు కథనాలు, కార్టూన్లతో తప్పుదోవ పట్టిస్తున్నారు

**ఆర్థిక నేరాల కేసుల నుంచి తప్పించుకునేందుకే జగన్ కాలయాపన చేస్తున్నారన్న మంత్రి**
**ఈడీ విచారణకు రాజకీయ రంగు పులుముతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ**
**వివేకా హత్య కేసులోనూ జగన్ రాజకీయ నాటకాలు ఆడారని తీవ్ర విమర్శలు**
**అవినీతి సొమ్ముతో పెట్టిన సాక్షి పత్రికతో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపణ**
**కేసుల విచారణ వేగవంతం చేసి నిజాలు బయటపెట్టాలని మంత్రి రవీంద్ర డిమాండ్**

వాస్తవాలను పక్కదారి పట్టించి, వాటిని రాజకీయంగా వాడుకోవడమే జగన్ రాజకీయ నీతి అని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తనపై ఉన్న ఆర్థిక నేరాల కేసుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ ఎదుటివారిపై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. తన పత్రికలో తప్పుడు కథనాలు, కార్టూన్లతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. గుడ్డ కాల్చి ఎదుటివారి మీద వేయడం జగన్‌కు అలవాటుగా మారిందని, దర్యాప్తు సంస్థల విచారణకు రాజకీయ రంగు పులుముతున్నారని ఆరోపించారు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ సుమారు రూ.48 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలపై 2011లో కాంగ్రెస్ హయాంలోనే సీబీఐ కేసులు నమోదు చేసిందని మంత్రి గుర్తుచేశారు. "షెల్ కంపెనీలను సృష్టించి, కంపెనీల వాటాల విలువను కృత్రిమంగా పెంచి, మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారనేది ప్రధాన ఆరోపణ. ఈ కేసుల నుంచి తప్పించుకునేందుకే ఇప్పుడు జగన్ నానా తంటాలు పడుతున్నారు" అని రవీంద్ర వివరించారు.



**వివేకా హత్య నుంచి ఈడీ విచారణ వరకు.. అన్నీ నాటకాలే**

తన బాబాయి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులోనూ జగన్ రాజకీయ నాటకాలు ఆడారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. "అప్పట్లో చంద్రబాబుపై నిందలు వేస్తూ 'నారాసుర రక్త చరిత్ర' అంటూ సాక్షి పత్రికలో కథనాలు రాయించారు. కానీ, ఆయన చెల్లెలు సునీత న్యాయపోరాటంతో నిజాలు వెలుగులోకి వచ్చి, విచారణ తాడేపల్లి ప్యాలెస్ వైపు దారితీయలేదా?" అని జగన్‌ను ప్రశ్నించారు. ప్రస్తుతం ఈడీ విచారణ వేగవంతం అవుతుండటంతో, దానిని అడ్డుకునేందుకు జగన్ 4,000కు పైగా డిశ్చార్జ్ పిటిషన్లు వేసి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. అవినీతి సొమ్ముతో ఏర్పాటైన సాక్షి పత్రిక, పేరుకు మాత్రమే సాక్షి అని, అది అసత్యాలకు నిలువుటద్దంగా మారిందని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. ఈడీ అనేది కేంద్ర ఆర్థిక శాఖ పరిధిలోని స్వతంత్ర దర్యాప్తు సంస్థ అని, రాష్ట్ర ప్రభుత్వానికి దానితో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. "విచారణ వేగవంతం అవుతుంటే, దానిపై రాజకీయ కక్ష సాధింపు అని ముద్ర వేస్తూ సాక్షిలో కార్టూన్లు, కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇది దర్యాప్తు సంస్థల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడమే" అని అన్నారు.

**ఆర్థిక నేరాలు సమాజానికి క్యాన్సర్ వంటివి**

ఆర్థిక నేరాలు దేశ ఆర్థిక వ్యవస్థకు, సమాజానికి క్యాన్సర్ వంటివని సుప్రీంకోర్టే చెప్పిందని మంత్రి గుర్తుచేశారు. "డబ్బుంటే కేసులను ఏళ్ల తరబడి సాగదీయవచ్చా? కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా విచారణను ఆలస్యం చేయవచ్చా? ఇది న్యాయవ్యవస్థను అపహాస్యం చేయడమే" అని రవీంద్ర మండిపడ్డారు. తన స్వార్థం కోసం కన్నతండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును సైతం కేసుల్లో ఏ5గా చేర్చే పరిస్థితికి జగనే కారణమయ్యారని, ఇది సిగ్గుచేటని విమర్శించారు. 16 నెలలు జైలులో ఉన్నా జగన్‌లో మార్పు రాలేదని, ఇప్పటికీ 'రప్పా రప్పా' అంటూ యువతను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. తప్పు చేసినవారు చట్టం నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరని, విచారణలో కొంత ఆలస్యం జరిగినా శిక్ష అనుభవించడం ఖాయమని హెచ్చరించారు. కేసుల విచారణను వేగవంతం చేసి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని దర్యాప్తు సంస్థలను, న్యాయస్థానాలను కోరారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా చట్టం నుంచి జగన్ తప్పించుకోలేరని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# శ్రీరాముని యుగారంభం..



బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు నితీష్ తివారీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న భారీ పౌరాణిక చిత్రం 'రామాయణ'. ఇప్పటికే ఇందులో నుంచి వచ్చిన ప్రతి అప్డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకోగా.. సినిమా విడుదల కోసం ఎంతో ఈగర్‌గా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే నవరాత్రుల శుభ సందర్భంగా ఈ సినిమా విడుదలపై బిగ్గెస్ట్ అప్డేట్ ఇస్తూ సరికొత్త పోస్టర్‌ను పంచుకున్నారు మేకర్స్. 'నవరాత్రి శుభ సందర్భంలో, మనం ఒక నూతన యుగ ఆవిర్భావానికి వేదికవుతున్నాం. ఇది శ్రీరాముని యుగారం భం.. నమిత్ మల్హోత్రా వారి 'రామాయణ – పార్ట్ 1': నవంబర్ 5 నుండి ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రీమియం ఫార్మాట్లలో థియేటర్లలో విడుదల కానుంది.. దసరా నాడు అడ్వాన్స్ బుకింగ్‌లు ప్రారంభమవుతాయి' అని ప్రకటించారు. అలాగే విడుదల చేసిన పోస్టర్‌లో రావణుడిగా యశ్ భీకర రూపంలో కనిపిస్తుండగా.. రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి లుక్ ప్రేక్షకులను ఆటకట్టుకుంటుంది. కాగా.. ఇందులో కాజల్ అగర్వాల్ మండోదరిగా, రకుల్ ప్రీత్ సింగ్ శూర్పణక పాత్రలో కనిపించబోతున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతోన్న ఈ భారీ మైథలాజికల్ డ్రామా రెండో భాగాన్ని వచ్చే ఏడాది దీపావళికి థియేటర్లలోకి తీసుకురానున్నారు.

# నాకు పెద్ద గుణపాఠం నేర్పింది..



భిన్నమైన కథలను, విభిన్న పాత్రలను ఎంచుకుంటూ టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో కిరణ్ అబ్బవరం. వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న ఆయన, ఇప్పుడు నటుడిగానే కాకుండా నిర్మాతగా, దర్శకుడిగా కూడా మారబోతూ తన మల్టీ టాలెంట్‌ను చూపిస్తున్నారు. 'గువ్వలచెరువు ఘాట్' సిరీస్‌తో ఓటీటీలోకి గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడమే కాకుండా, 'రియాలిటీ' అనే సినిమాతో మెగాఫోన్ పట్టి దర్శకుడిగా మారనున్నారు. ఈ క్రమంలో తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో కిరణ్ అబ్బవరం తన కెరీర్, రాబోయే చిత్రాల గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. నేటి సమాజంలో మధ్యతరగతి యువత ఎదుర్కొంటున్న పెళ్లి ఒత్తిళ్ల నేపథ్యంలోనే 'రియాలిటీ' సినిమా కథ సాగుతుందని కిరణ్ తెలిపారు. పెళ్లి చేసుకోవాలనుకునే ఓ కుర్రాడి జీవితంలో ఎదురయ్యే సరదా సంఘటనలను ఈ చిత్రంలో వినోదాత్మకంగా చూపించబోతున్నామని చెప్పారు. ఈ సినిమా కోసం నటనతో పాటు దర్శకత్వ, రచన బాధ్యతలను కూడా తానే స్వయంగా తీసుకున్నట్లు స్పష్టం చేశారు.

గత అనుభవాల గురించి మాట్లాడుతూ.. 2023లో విడుదలైన 'మీటర్' చిత్రాన్ని ప్రేక్షకులు తిరస్కరించడం తనకు పెద్ద గుణపాఠం నేర్పిందని కిరణ్ అబ్బవరం ఓపెన్‌గా అంగీకరించారు. సినిమాల్లో కొత్తదనం లేకపోతే జనాలు ఆదరించరని తనకు అర్థమైందని, ప్రేక్షకులు ట్రోల్ చేసేలోపే మనల్ని మనం సరిదిద్దుకోవాలని అన్నారు. అందుకే ఇప్పుడు తన తదుపరి చిత్రాల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇక తన లైనప్ గురించి చెబుతూ.. శ్రీకాంత్ పుష్పాల దర్శకత్వంలో 'ఇంద్రపుత్ర' సినిమా చేస్తున్నానని, ఇది పీరియాడిక్ చిత్రం కాకపోయినా మైథాలజీ టచ్‌తో సాగే నేటితరం కథ అని చెప్పారు. ఇందులో కత్తులు తిప్పుతూ భారీ కాస్ట్యూమ్స్‌లో కనిపించనున్నట్లు తెలిపారు. అలాగే తాను నిర్మాతగా తెరకెక్కిస్తున్న 'హత' చిత్రం ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుందని, సినిమా ప్రారంభమైన 15 నిమిషాల తర్వాత ఆడియెన్స్‌ను సీటు అంచున కూర్చోబెట్టేలా ఈ థ్రిల్లర్ ఉంటుందని వివరించారు. ఇక తాను నటించిన 'గువ్వలచెరువు ఘాట్' వెబ్ సిరీస్‌లో ఒక జర్నలిస్ట్‌గా విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలిపారు.



# అక్టోబర్ 23కి వాయిదా

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కాంబినేషన్‌లో రాబోతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి అజయ్–అతుల్ సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ప్రత్యంగిరి సినిమాస్ బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో నిర్మితమైన ఈ సినిమాపై ఆడియెన్స్‌లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా విడుదలకు సంబంధించి మేకర్స్ ఒక సంచలన అప్‌డేట్‌ను సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న ఈ చిత్రం, తొలి రోజున విదేశాల్లో కేవలం ఒరిజినల్ తెలుగు వెర్షన్‌లో మాత్రమే ప్రదర్శించబడుతుందని మేకర్స్ స్పష్టం చేశారు. ఇతర భాషల డబ్బింగ్ వెర్షన్లకు సంబంధించిన కంటెంట్ సిద్ధం చేయడంలో కొంత ఆలస్యం జరగడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ కారణంగా నాన్–తెలుగు డబ్బింగ్ వెర్షన్ల రిలీజ్‌ను ఒక వారం పాటు పొడిగించి, వేసినట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ పాన్–ఇండియా రేంజ్ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాన్–తెలుగు ఫ్యాన్స్ ఈ నిర్ణయంతో కొంత నిరాశకు గురవుతున్నారు. అయినప్పటికీ ఓవర్సీస్ మార్కెట్‌లో 'రణబాలి' మూవీకి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ మాత్రం చాలా జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే ప్రీ–సేల్స్ ద్వారా ఈ సినిమా 50 వేల డాలర్ల ల్యాండ్‌మార్క్‌ను దాటేసి బాక్సాఫీస్ వద్దమంచి బుకింగ్స్ సాధిస్తోంది.

# మ్యాజిక్ చూసేందుకు ఎదురుచూస్తున్నా..



ఇటీవల 'పూజా మేరీ జాన్', 'డెకాయిట్' వంటి విభిన్న చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్.. ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌తో సందడి చేయడానికి సిద్ధమయ్యారు. బాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్, ఫిల్మ్‌మేకర్ గణేష్ ఆచార్య తన రియల్ లైఫ్ జర్నీ ఆధారంగా తెరకెక్కించిన బయోపిక్ డ్రామా 'గణేష్ డస్ట్ టు స్టార్‌డస్ట్' లో మృణాల్ భాగమయ్యారు. మాస్టర్‌జీ బయోపిక్‌లో భాగమవ్వడంపై మృణాల్ ఠాకూర్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'ఈ ట్రైలర్ కేవలం అందమైన విజువల్స్ మాత్రమే కాదు మాస్టర్‌జీ.. మీ కష్టానికి, ప్యాషన్‌కు అద్దం పట్టే రిఫ్లెక్షన్ ఇది. మీ ప్రయాణంలో రెండు పాటల ద్వారా నేను కూడా భాగస్వామి కావడం చాలా సంతోషంగా ఉంది. వెండితెరపై మీరు క్రియేట్ చేయబోయే మ్యాజిక్ చూసేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను" అని మృణాల్ రాసుకొచ్చింది. ఇక విడుదలైన ట్రైలర్ అంచనాలను పెంచుతోంది. అతి సాధారణ స్థాయి నుంచి వచ్చి, అనేక కష్టాలు, కన్నీళ్లు దాటుకుని బాలీవుడ్ టాప్ కొరియోగ్రాఫర్‌గా ఎదిగిన గణేష్ ఆచార్య జీవిత కథ ఆధారంగా రాబోతుండటం సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఇందులో శివాంశు సోని, అలోక్ షా, సుకన్య కలన్ ప్రధాన పాత్రలు పోషించగా, గణేష్ ఆచార్య స్వయంగా కథ, దర్శకత్వం అందించారు. వి2ఎస్ ప్రొడక్షన్‌డ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పణలో ఆయన కుమార్తె సౌందర్య ఆచార్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జునైద్ కుమార్ సంగీతం అందించిన ఈ సినిమా డిసెంబర్ 11న థియేటర్లలోకి రాబోతున్నట్లు మృణాల్ స్పష్టం చేశారు.

# సెంచరీతో కదంతొక్కిన రింకూ సింగ్



రంజీ ట్రోఫీ 2026–27లో ఉత్తర్‌ప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న టీమిండియా ఆటగాడు రింకూ సింగ్ సెంచరీతో కదంతొక్కాడు. బిహార్‌తో ఇవాళ మొదలైన ఎలైట్ గ్రూప్–ఏ మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో ఉత్తర్‌ప్రదేశ్ తొలుత బ్యాటింగ్ చేస్తుండగా.. రింకూ తొలి రోజే మూడంకెల మార్కును తాకాడు. 164 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 109 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.

మరో యూపీ ఆటగాడు మాధవ్ కౌశిక్ (124 నాటౌట్) అజేయ సెంచరీతో రింకూకు జతగా క్రీజ్‌లో ఉన్నాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి యూపీ స్కోర్ 3 వికెట్ల నష్టానికి 287గా ఉంది. అభిషేక్ గోస్వామి (13), కెప్టెన్ ఆర్యన్ జుయల్ (13), కరణ్ శర్మ (13) ఔటయ్యారు. బిహార్ బౌలర్లలో సూరజ్ కశ్యప్ 2, అమోద్ యాదవ్ ఓ వికెట్ పడగొట్టారు. కాగా, రింకూ ప్రస్తుతం ఏ ఫార్మాట్‌లోనూ భారత జట్టులో లేడు. కొద్ది రోజుల కిందట టీ20 జట్టులో స్థానం కోల్పోయిన అతడు రీఎంట్రీ కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ మధ్యలో దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నాడు. ముఖ్యంగా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో రింకూ సెంచరీతో కదంతొక్కిన రింకూ సింగ్

రంజీ ట్రోఫీ 2026–27లో ఉత్తర్‌ప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న టీమిండియా ఆటగాడు రింకూ సింగ్ సెంచరీతో కదంతొక్కాడు. బిహార్‌తో ఇవాళ మొదలైన ఎలైట్ గ్రూప్–ఏ మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో ఉత్తర్‌ప్రదేశ్ తొలుత బ్యాటింగ్ చేస్తుండగా.. రింకూ తొలి రోజే మూడంకెల మార్కును తాకాడు. 164 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 109 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.

మరో యూపీ ఆటగాడు మాధవ్ కౌశిక్ (124 నాటౌట్) అజేయ సెంచరీతో రింకూకు జతగా క్రీజ్‌లో ఉన్నాడు. తొలి రోజు ఆట ?ముగిసే సమయానికి యూపీ స్కోర్ 3 వికెట్ల నష్టానికి 287గా ఉంది. అభిషేక్ గోస్వామి (13), కెప్టెన్ ఆర్యన్ జుయల్ (13), కరణ్ శర్మ (13) ఔటయ్యారు. బిహార్ బౌలర్లలో సూరజ్ కశ్యప్ 2, అమోద్ యాదవ్ ఓ వికెట్ పడగొట్టారు. కాగా, రింకూ ప్రస్తుతం ఏ ఫార్మాట్‌లోనూ భారత జట్టులో లేడు. కొద్ది రోజుల కిందట టీ20 జట్టులో స్థానం కోల్పోయిన అతడు రీఎంట్రీ కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ మధ్యలో దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నాడు. ముఖ్యంగా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో రింకూ చాపకింద నీరులా ప్రవహిస్తున్నాడు.

ఈ ఫార్మాట్‌లో అతడు 77 ఇన్నింగ్స్‌ల్లో 10 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలు బాదాడు. తాజా ప్రదర్శనలతో రింకూ మరోసారి భారత సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. రింకూ ప్రస్తుతం భారత–ఏ జట్టులోనూ స్థానానికి నోచుకోలేదు. త్వరలో న్యూజిలాండ్‌లో పర్యటించబోయే ఏ జట్టులో కూడా రింకూకు చోటు దక్కలేదు. ?చాపకింద నీరులా ప్రవహిస్తున్నాడు. ఈ ఫార్మాట్‌లో అతడు 77 ఇన్నింగ్స్‌ల్లో 10 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలు బాదాడు. తాజా ప్రదర్శనలతో రింకూ మరోసారి భారత సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. రింకూ ప్రస్తుతం భారత–ఏ జట్టులోనూ స్థానానికి నోచుకోలేదు. త్వరలో న్యూజిలాండ్‌లో పర్యటించబోయే ఏ జట్టులో కూడా రింకూకు చోటు దక్కలేదు.

# స్మృతి మంధానకు ప్రత్యేక గౌరవం

**యునిసెఫ్ ఇండియా సెలబ్రిటీ అడ్వకేట్‌గా క్రికెటర్ స్మృతి మంధాన**
**అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఈ నియామకం**
**బాలికలకు సమాన అవకాశాలు, ఆరోగ్యం కోసం ప్రచారం చేయనున్న స్మృతి**
**స్మృతి ప్రస్థానం ఎందరో బాలికలకు స్ఫూర్తిదాయకమన్న యునిసెఫ్**
**ఇటీవలే భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన మంధాన**

భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్, స్టార్ బ్యాటర్ స్మృతి మంధానకు అరుదైన గౌరవం దక్కింది. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐక్యరాజ్యస మితికి చెందిన యునిసెఫ్ ఇండియా ఆమెను తమ 'సెలబ్రిటీ అడ్వకేట్'గా నియ మించింది. ఈ కొత్త బాధ్యతలో భాగంగా బాలికల హక్కులు, భద్రత, వారి సామ ర్థ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు క్రీడల్లో బాలికలకు సమాన అవకాశాలు కల్పించేందుకు స్మృతి కృషి చేస్తుంది. బాలికల ఆరోగ్యం, శ్రేయస్సు, సాధికారత కోసం యునిసెఫ్ ఇండియా చేపట్టే కార్యక్ర మాలకు మంధాన మద్దతుగా నిలవనుంది. ఈ నియామకంపై స్మృతి మంధాన హర్షం వ్యక్తం చేసింది. "యునిసెఫ్ ఇండియా సెలబ్రిటీ అడ్వకేట్‌గా చేరడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. క్రికెట్ ఆడుతూ పెరిగిన నాకు, ప్రతి కల ఒక అవకాశంతోనే మొదలవుతుందని తెలిసింది. కఠోర శ్రమ, పట్టుదల, ప్రోత్సాహం ఉంటే ఆ అవకాశాన్ని అద్భుతంగా మార్చుకోవచ్చు. ప్రతి చిన్నారి, యువత పెద్ద కలలు కని, వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకునే అవకాశం పొందాలి" అని ఆమె పేర్కొంది. గతంలో కూడా స్మృతి లింగ సమానత్వంపై యునిసెఫ్–ఐసీసీ నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంది. యునిసెఫ్ ఇండియా ప్రతినిధి సింథియా మెక్‌కాఫ్రే మాట్లాడుతూ.. స్మృతి నియామకంపై ఆనందం వ్యక్తం చేశారు. "ఒక యువ అథ్లెట్‌గా ప్రయాణం మొదలుపెట్టి, ప్రపంచ స్థాయి క్రికెట్ ఐకాన్‌గా ఎదిగిన స్మృతి ప్రస్థానం.. ప్రతిభకు అవకాశం తోడైతే ఏం సాధించవచ్చో బాలికలకు నిరూపిస్తుంది.

ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా ఉన్న భారత్‌లో, బాలికల హక్కులు, నాయకత్వం, శ్రేయస్సుపై పెట్టుబడి పెట్టడమే దేశానికి అత్యంత తెలివైన పెట్టుబడి. ప్రతి బాలిక నేర్చుకోవడానికి, ఆడటానికి, నాయకత్వం వహించడానికి, తన సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి స్మృతితో కలిసి పనిచేయాలని ఎదురుచూస్తున్నాం" అని వివరించారు.

ఇటీవలే హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీ నుంచి తప్పుకోవడంతో స్మృతి మంధాన జట్టు పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే.




2025లో తొలిసారిగా ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టులో ఆమె కీలక సభ్యురాలు. అదే ఏడాది, ఒక క్యాలెండర్ ఇయర్‌లో 1,000 వన్డే పరుగులు చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా రికార్డు సృష్టించింది.

2026 నాటికి మహిళల అంతర్జాతీయ క్రికెట్, టీ20 ఫార్మాట్లలో అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణిగా ఆమె నిలిచింది. ప్రస్తుతం మహిళల వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న స్మృతి, అర్జున అవార్డు గ్రహీత, అలాగే రెండుసార్లు 'ఐసీసీ ఉమెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును కూడా గెలుచుకుంది.

# రీఎంట్రీలో సూర్యకుమార్ అట్టర్ ప్లాప్



టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన పునరాగ మనంలో తీవ్రంగా నిరాశపరిచాడు. ఇటీ వలే రంజీ ట్రోఫీకి ప్రకటించిన ముంబై జట్టులో చోటు దక్కకపోవడంతో, ప్రస్తుతం అతడు ముంబై క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ కప్ టోర్నీలో ఆడుతున్నాడు. అయితే ఈ టోర్నీలో ఎంఐజీ క్రికెట్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సూర్యకుమార్.. ముస్లిం యునైటెడ్ స్పోర్ట్స్ క్లబ్‌తో జరిగిన తన తొలి మ్యాచ్‌లో ఘోరంగా విఫలమ య్యాడు. ముస్లిం యునైటెడ్ స్పోర్ట్స్ క్లబ్ నిర్దేశించిన 154 పరుగుల లక్ష్య ఛేదనలో ఎంఐజీ క్లబ్ తరఫున సూర్యకుమార్ యాదవ్ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఇన్నింగ్స్ ఆరంభంలో వరుసగా మూడు బౌండరీలు బాది మంచి ఊపు మీదు న్నట్లు కనిపించినా.. ఆ జోరును ఎక్కువసేపు కొనసాగించలేకపో యాడు. కేవలం 10 బంతుల్లో 17 పరుగులు మాత్రమే చేసి, బౌలర్ కరణ్ భద్రా బౌలింగ్‌లో స్టంపౌట్‌గా వెనుదిరిగాడు.

సూర్యకుమార్ విఫలమైనప్పటికీ, ఎంఐజీ క్రికెట్ క్లబ్‌లోని ఇతర బ్యాటర్లు రాణించ డంతో ఆ జట్టు విజయాన్ని అందుకుంది. ఓపెనర్ కౌశిక్ చిఖాలికర్ 24 బంతుల్లో 49 పరుగులతో విరుచుకుపడగా, షీష్ శెట్టి 21 బంతుల్లో 32 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

## రంజీ జట్టులో దక్కని చోటు

వాస్తవానికి సూర్యకుమార్ యాదవ్ 'రంజీ ట్రోఫీ 2026–27' సీజన్‌లో ముంబై తరఫున బరిలోకి దిగాలని భావించాడు. అయితే దాదాపు ఏడాది కాలంగా ఆయన రెడ్‌బాల్ క్రికెట్‌కు దూరంగా ఉండటంతో సెలక్టర్లు ఆయనను రంజీ జట్టు ఎంపికకు పరిగణనలోకి తీసుకోలేదు.

తొలి మ్యాచ్‌కు ఎంపిక చేసిన జట్టులో అతడికి చోటు దక్కలేదు. ఈ క్రమంలో తన మ్యాచ్ ప్రాక్టీస్ కోసం ఫామ్‌ను నిరూపించుకోవడానికి సూర్య ఈ ప్రెసిడెంట్స్ కప్‌లో ఆడాలని నిర్ణయించుకున్నాడు. కానీ ఇక్కడ కూడా అతడు నిరాశపరిచాడు. తొలి మ్యాచ్‌లో విఫలమైనప్పటికి మిగిలిన మ్యాచ్‌లలో అతడు రాణిస్తే తిరిగి రంజీ జట్టుకు ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.9100900931